
Cell : 98498 39560
RNI.No : APTEL/2021/80994

# వజ్ర భారతి


Dare to Write... Dare to fight
vajrabharathi@gmail.com
ఎడిటర్ : పమ్మి ఏడుకొండలు
సామాజిక, రాజకీయ జాతీయ తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను
'వజ్రభారతి' తెలుగు దినపత్రిక లో ఆంధ్ర ప్రదేశ్ మరియు తెలంగాణ రాష్ట్రాలలో అన్ని జిల్లాలకు, మండలాలకు నియోజకవర్గ ఇన్‌ఛార్జిలు, మండల విలేకరులు కావలెను.
98498 39560




సంపుటి : 5 | సంచిక : 95 | ఎడిటర్ : పి.ఏడుకొండలు | వెల : 2 రూపాయిలు | తేదీ: శనివారం 4-4-2026 | పేజీలు : 10 | E-mail:vajrabharathi@gmail.com

## అమరావతి ఇక అన్‌స్టాపబుల్..
# ఇది చారిత్రాత్మకం.



- ఆంధ్రప్రదేశ్ చరిత్రలో ఇది చారిత్రాత్మకం..
- ఈ చారిత్రక విజయం అమరావతి రైతులకు అంకితం..
- సుస్థిరతకు, రాష్ట్ర ప్రగతికి, అభివృద్ధికి ఇది ఒక కొత్త నాంది..
- ప్రధాని మోడీకి, అమిత్ షాకు హృదయపూర్వక ధన్యవాదాలు..
- ఏపీ పునర్వ్యవస్థీకరణ (సవరణ)బిల్లు ఆమోదంపై సీఎం చంద్రబాబు హర్షం..

అమరావతి ఇక అన్‌స్టాపబుల్.. ఇది చారిత్రాత్మకం.. మోడీ, అమిత్‌షాకు హృదయపూర్వక ధన్యవాదాలు రాజధానిగా అమరావతికి చట్టబద్ధత లభించడం రాష్ట్ర చరిత్రలో సువర్ణ అధ్యాయమని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు. పార్లమెంటులోని ఉభయ సభల్లో 'ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ బిల్లు, 2026' ఏకగ్రీవంగా ఆమోదం పొందటంపై ఆయన హర్షం వ్యక్తం చేశారు. ఆంధ్రప్రదేశ్ ప్రజల సుదీర్ఘ నిరీక్షణకు, వారి సంకల్పానికి జాతీయ స్థాయిలో గుర్తింపు లభించిందని, ఐదు కోట్ల ఆంధ్రుల ఆకాంక్షలు నేడు దేశ రాజధానిలో ప్రతిధ్వనించాయని ఆయన అన్నారు. ఈ సందర్భంగా ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ, కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్‌షాకు సీఎం చంద్రబాబు ధన్యవాదాలు

- మిగతా 2వ పేజీలో

## తెలంగాణకు నేను వ్యతిరేకం కాదు

- తెలంగాణ నా బ్రెయిన్ చైల్డ్
- ప్రధాని మోడీకి ధన్యవాదాలు తెలియచేస్తున్నా
- ఆ గౌరవాన్ని ఎప్పుడూ పోగొట్టుకోను

2లో



## తెలంగాణను దక్షిణ ఆసియా టెక్స్‌టైల్
# రాజధానిగా తీర్చిదిద్దుతాం..

### పర్యావరణ పరిరక్షణ దిశగా అభివృద్ధి చేస్తాం

- 2047 నాటికి దక్షిణాసియా వస్త్ర పరిశ్రమ రాజధానిగా తెలంగాణ
- ఇక్కడ వస్త్రోత్పత్తి పరిశ్రమ కాదు.. మనకు ఒక జీవనాధారం
- ప్రపంచానికి సరితూగే విధానాలు.. మానవ వనరులే బలం
- భారత్‌లో పత్తి ఉత్పత్తి, నాణ్యతలో అగ్రగామిగా తెలంగాణ
- హైటెక్స్‌లో ఏషియన్ టెక్స్‌టైల్ కాన్ఫరెన్స్‌లో సీఎం రేవంత్‌రెడ్డి

హైదరాబాద్: పర్యావరణ పరిరక్షణకు అత్యంత ప్రాధాన్యం ఇస్తూ గ్రీన్ టెక్స్‌టైల్ హబ్‌లను అభివృద్ధి చేస్తామని ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి ప్రకటించారు. 2047 నాటికి తెలంగాణను దక్షిణ ఆసియాకు టెక్స్‌టైల్ రాజధానిగా తీర్చిదిద్దుతామని వెల్లడించారు. యువత, మహిళలను లక్ష్యంగా చేసుకొని సంప్రదాయ వస్త్రోత్పత్తికి ఆధునికతను

- మిగతా 2వ పేజీలో

## గిరిజనుల ఏ ఒక్క హామీ కాంగ్రెస్ ప్రభుత్వం నెరవేర్చలేదు

- డెడ్ స్టోరేజీకి చేరిన జూరాల ప్రాజెక్టు
- కోయిల్ సాగర్ ఆయకట్టుకు నీటి కష్టాలు తీవ్రం
- నారాయణపూర్ నుంచి నీటి విడుదలకు ప్రభుత్వ ప్రయత్నాలు
- కర్ణాటకతో చర్చలు.. 5 టీఎంసీల కోసం విజ్ఞప్తి



2లో

## 365 రోజులున్నా ఫలితం శూన్యం

- బెంగాల్ ప్రజలకు మీరంటే ఇష్టం లేదు!
- అమిత్ షా ప్రకటనపై సీఎం మమత ఎద్దేవా
- మాల్దా ఘటన ఎంఐఎం కుట్ర అంటూ ఆరోపణ



2లో

## మీరు ఏకవచనంతో మాట్లాడొచ్చా

- నేను సీఐ పేరు ఎక్కడైనా ప్రస్తావించానా?
- మీరు పెట్టే అక్రమ కేసులు నిలబడతాయా?
- మీకు చేతనైతే ఆ విషయంపై స్పందించండి



2లో

# రాజ్యసభలో గొంతు నొక్కేశారు

- ఏడుగురు సభ్యులున్న మాకు 5 నిమిషాలు.. ఇద్దరున్న టీడీపీకి 15 నిమిషాలా?
- అమరావతిలో ప్రజాధనం లూటీ చేస్తున్నారు
- నిర్మాణాల పేరుతో నిలువు దోపిడీ.. చదరపు అడుగుకు రూ.14 వేలు ఖర్చా?
- రాజధాని రైతులు 29 వేల మందికి న్యాయం జరిగేలా బిల్లులో పెట్టాలి
- కెమెరా ఫోకస్‌లతో పబ్లిసిటీ స్టంట్లు.. దీనిపై విచారణ జరగాలి
- వైఎస్సార్ కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ నేత, ఎంపీ వైవీ సుబ్బారెడ్డి

2లో





2లో

## ఆ చమురు నౌక చైనాకు మళ్లింది!

- 6 లక్షల బ్యారళ్లతో భారత్ బయల్దేరిన 'పింగ్ షున్'
- ఉన్నట్టుండి చైనాలోని డోంగ్‌యింగ్‌కు మళ్లిన వైనం
- చెల్లింపుల అంశమే కారణం కావచ్చని అనుమానాలు

# పాత పేరు.. కొత్త అజెండా!

- టీఆర్ఎస్ పేరు ఖాళీగా ఉంది.. ఎవరైనా వాడుకోవచ్చు
- ప్రొ. జయశంకర్ సిద్ధాంతాల ప్రకారం పని చేస్తాం
- పార్టీ ఆవిర్భావం తర్వాత భారీగా చేరికలుంటాయి
- నిద్రావస్థలో బీఆర్ఎస్.. ప్రథమ శత్రువు కాంగ్రెస్సే
- ప్రైవేటు విద్యాసంస్థల ఫీజుల దోపిడీని ప్రభుత్వం అడ్డుకోవటం లేదు
- ప్రైవేటు టీచర్ల హక్కుల కోసం పోరాడుతాం: కవిత



# గిరిజనుల ఏ ఒక్క హామీ కాంగ్రెస్ ప్రభుత్వం నెరవేర్చలేదు

తెలంగాణ రాష్ట్రంలో గిరిజనుల అభివృద్ధి, సంక్షేమం కేవలం కేసీఆర్ నాయకత్వంలోని బీఆర్ఎస్ ప్రభుత్వంతోనే సాధ్యమైందని మాజీ మంత్రి హరీష్ రావు స్పష్టం చేశారు. నారాయణపేట జిల్లా కొత్తపల్లిలో బావోజీ మహారాజ్‌ను దర్శించుకున్న ఆయన, అనంతరం గిరిజన సోదరులను ఉద్దేశించి ప్రసంగిస్తూ కాంగ్రెస్ ప్రభుత్వంపై విమర్శనాస్త్రాలు సంధించారు. గిరిజనులకు ఇచ్చిన ఏ ఒక్క హామీని కూడా ప్రస్తుత ప్రభుత్వం నెరవేర్చలేదని ఆయన ఆరోపించారు. దశాబ్దాల కాలంగా గిరిజనులు కలలుగన్న "మా తండాలో మా రాజ్యం" నినాదాన్ని నిజం చేసింది కేసీఆర్ మాత్రమేనని హరీష్ రావు గుర్తు చేశారు. గత కాంగ్రెస్, టీడీపీ ప్రభుత్వాలు పట్టించుకోని 3,100 గిరిజన తండాలను గ్రామ పంచాయతీలుగా మార్చిన ఘనత బీఆర్ఎస్‌దేనని ఆయన పేర్కొన్నారు. అలాగే, విద్య , ఉద్యోగాల్లో గిరిజనుల రిజర్వేషన్లను 6 శాతం నుండి 10 శాతానికి పెంచడం వల్ల నేడు వేలాది మంది గిరిజన బిడ్డలు డాక్టర్లు, ఇంజనీర్లుగా ఉన్నత పదవుల్లో స్థిరపడుతున్నారని ఆయన వివరించారు. గిరిజనుల ఆరాధ్య దైవం సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతిని అధికారికంగా రాష్ట్ర పండుగగా ప్రకటించి, నిధులు కేటాయించి ఊరూరా ఘనంగా నిర్వహించేలా చేసింది తమ ప్రభుత్వమేనని హరీష్ రావు గర్వంగా చెప్పారు. కొత్తపల్లి ప్రాంతంలో రూ. 8 కోట్లతో బ్రిడ్జిని నిర్మించడంతో పాటు, రూ. 50 లక్షలతో బంజారా భవనాన్ని, బావోజీ మహారాజ్ దేవాలయ అభివృద్ధికి రూ. 80 లక్షల నిధులను మంజూరు చేయించినట్లు ఆయన గుర్తు చేశారు భూములకు పట్టాలు ఇస్తామని చెప్పి కేసీఆర్ 6 లక్షల ఎకరాలకు పట్టాలు పంపిణీ చేయడమే కాకుండా, వారికి రైతుబంధు, రైతుబీమా వంటి సౌకర్యాలను కల్పించారని హరీష్ రావు తెలిపారు. అయితే ప్రస్తుత కాంగ్రెస్ పాలనలో లంబాడాలకు కనీసం మంత్రి పదవి కూడా లేదని, గిరిజనులను కేవలం ఓట్ల కోసమే వాడుకుంటున్నారని ఆయన విమర్శించారు. గిరిజన ప్రాంతాల అభివృద్ధిని కాంగ్రెస్ గాలికొదిలేసిందని, ఇచ్చిన హామీలన్నీ బుట్టదాఖలు అయ్యాయని ఆయన మండిపడ్డారు.

## 365 రోజులున్నా ఫలితం శూన్యం

గజోల్: అసెంబ్లీ ఎన్నికల వేళ పశ్చిమ బెంగాల్‌లో 15 రోజులుపాటు ఉంటానంటూ కేంద్ర హోంమంత్రి అమిత్ షా చేసిన ప్రకటనపై సీఎం మమతా బెనర్జీ తనదైన శైలిలో స్పందించారు. 'అమిత్ షా అన్నా, బీజేపీ అన్నా బెంగాల్ ప్రజలకు గిట్టదు. అందుకే అమిత్ షా ఇక్కడ 15 రోజులు కాదు..ఏకంగా 365 రోజులపాటు మకాం వేసినా ఎలాంటి ఫలితమూ ఉండదు'అంటూ వ్యాఖ్యానించారు. శుక్రవారం మాల్డా జిల్లా గజోల్‌లో ఎన్నికల ర్యాలీలో ప్రసంగించారు. మాల్దాలో సర్ దరఖాస్తుల పరిశీలనకు వెళ్లిన న్యాయాధికారులను 8 గంటలపాటు నిర్బంధంలో ఉంచిన ఘటనపై మమత స్పందిస్తూ.. బీజేపీ హైదరాబాద్ కోకిల ఈ కుట్రకు పథకం వేసిందంటూ పరోక్షంగా ఎంఐఎం చీఫ్ అసదుద్దీన్ ఒవైసీని ఉద్దేశిస్తూ వ్యాఖ్యానించారు. ఇటీవల టీఎంసీ నుంచి వేరుపడి ఆమ్ జనతా ఉన్నయన్ పేరుతో పార్టీ పెట్టిన హుమాయూన్ కబీర్‌కు మద్దతు ప్రకటించిన ఎంఐఎం చీఫ్ ముస్లింల ఓట్లు చీల్చేందుకు ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. బీజేపీ హైదరాబాద్ నుంచి తీసుకువచ్చిన ఎంఐఎం, ఐఎస్ఎఫ్ కార్యకర్తలకు మాల్దా ఘటనలో ప్రమేయం ఉందన్నారు. ఇందులో కాంగ్రెస్ హస్తం కూడా ఉందని చెప్పారు. 'మాల్దా ఘటన బెంగాల్ పరువును మంటగలిపింది. ఈ ఘటనకు కారణం స్థానికులు కారు. వాళ్లకు ఇబ్బందులు ఉండే ఉండొచ్చు. బయటి వ్యక్తులే వారిని ఈ ఉచ్చులోకి లాగారు. హైదరాబాద్ నుంచి తమ మతానికి చెందిన కొందరిని వెంటేసుకు వచ్చిన ఒక బీజేపీ కోయిల దీని వెనుక ఉంది. పారిపోయేందుకు ప్రయత్నిస్తున్న వారిని ఎయిర్‌పోర్టులో మా సీఐడీ బృందం రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకుంది'అని మమత తెలిపారు.

## మీరు ఏకవచనంతో మాట్లాడొచ్చా

తెలుగుదేశం ప్రభుత్వం దోపిడీ, అక్రమాలపై పోరాడే వారికి అండగా ఉండటమే తన ఉద్యోగం అని మాజీ మంత్రి పేర్ని నాని చెప్పారు. పోరాటం చేసే వారిపై అక్రమ కేసులు పెట్టిన వారిని నిలదీయడమే తన పని అని తెలిపారు. కూటమి ప్రభుత్వం ఎన్ని కేసులు పెట్టినా, జైల్లో పెట్టినా ప్రశ్నిస్తూనే ఉంటా అని.. అన్యాయానికి గురైనోడే ప్రశ్నిస్తాడన్నారు. రాజకీయాల్లో చెడిపోయిన వారి లాగే పోలీసుల్లోనూ కొందరు చెడిపోయారని విమర్శించారు. యూనిఫాం వేసుకుని కూడా కొందరు బార్లలో మందు తాగుతున్నారని మండిపడ్డారు. కృష్ణా జిల్లా పోలీసు సంఘం అధ్యక్షుడు జైపాల్‌పై పేర్ని నాని ఫైర్ అయ్యారు. 'మీరు ఏకవచనంతో మాట్లాడొచ్చా. తండ్రి వయసుంటే ఏం పీక్కుంటారో పీక్కోండి సీఐ అనొచ్చా. గత వైసీపీ ప్రభుత్వంలో మచిలీపట్నంలో సీఐ పరమేశ్వర్ ఎప్పుడు పనిచేశారు. వైసీపీ ప్రభుత్వంలో ఏ పేదవాడి ఇంటిని మేం కొట్టించాం. మేం ఏ పేదవాడి ఇంటిని కూలగొడుతుంటే.. ఈ సీఐ వచ్చి బందోబస్తు ఇచ్చారు. వయసులో పెద్ద వారైనంత మాత్రాన ఏకవచనంతో సంభోదిస్తారా?. నువ్వు నువ్వు మీరు అనొచ్చు.. మేం అనకూడదా?. నేను పోలీసుల గురించే మాట్లాడానని మీకు మీరు అన్వయించుకోవడమేనా?. గుమ్మడికాయ దొంగలు ఎవరంటే మీరు భుజాలు తడుముకోవడం దేనికి. నేను సీఐ పేరు ఎక్కడైనా ప్రస్తావించానా?. పంపుల దగ్గర తగాదాలతో మీకేం సంబంధం. మీరు పెట్టే అక్రమ కేసులు నిలబడతాయా?. కంకిపాడులో పేకాట ఆడిస్తున్నందుకు పరమేశ్వర్ సస్పెండ్ అయ్యాడు. మీకు చేతనైతే ఆ విషయంపై స్పందించండి' అని పేర్ని నాని ఫైర్ అయ్యారు.

## రాజ్యసభలో గొంతు నొక్కేశారు

న్యూఢిల్లీ: ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ (సవరణ) బిల్లు2026పై రాజ్యసభలో జరిగిన చర్చ సందర్భంగా వైఎస్సార్‌సీపీ గొంతు నొక్కే ప్రయత్నం జరిగిందని, ఉద్దేశపూర్వకంగానే తమకు తక్కువ సమయం కేటాయించారని ఆ పార్టీ పార్లమెంటరీ పార్టీ నేత వైవీ సుబ్బారెడ్డి చెప్పారు.ఆచరణ సాధ్యం కాని రీతిలో ప్రజలకు భ్రమలు కల్పిస్తూ సీఎం చంద్రబాబు మోసం చేస్తున్నందున అక్కడ జరుగుతున్న అవినీతిని, లోపభూయిష్టమైన బిల్లును మాత్రమే వ్యతిరేకిస్తున్నామని మరోసారి స్పష్టం చేశారు. రాజ్యసభలో జరిగిన పక్షపాత వైఖరిపై ఆయన పార్టీ లోక్‌సభాపక్ష నేత, ఎంపీ పి.వి.మిథున్‌రెడ్డి, ఎంపీలు డాక్టర్ మద్దిల గురుమూర్తి, ఆళ్ల అయోధ్యరామిరెడ్డి, గొల్ల బాబూరావుతో కలిసి ఢిల్లీలో ఉపరాష్ట్రపతి, రాజ్యసభ చైర్మన్ రాధాకృష్ణన్‌కు లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేశారు. అనంతరం వైవీ సుబ్బారెడ్డి మీడియాతో మాట్లాడుతూ రాజ్యసభ చైర్మన్‌కు చేసిన ఫిర్యాదులో పేర్కొన్న అంశాలను వివరించారు. సభలో జరిగిన వివక్ష, అమరావతి నిర్మాణంలో జరుగుతున్న ప్రజాధనం లూటీని తీవ్రస్థాయిలో ఎండగట్టారు.

# తెలంగాణను దక్షిణ ఆసియా టెక్స్‌టైల్ రాజధానిగా తీర్చుదిద్దుతాం..

(మొదటి పేజీ తరువాయి)

జోడించి డిజైన్, కుట్టు పని తదితరాల్లో శిక్షణ అందిస్తామని పేర్కొన్నారు. ప్రపంచానికి ఔషధాలు, వ్యాక్సి న్లు అందిస్తున్న తెలంగాణలో తయారయ్యే దుస్తులను ప్రపంచవ్యాప్తంగా ప్రతి ఒక్కరూ ధరించేలా వస్త్ర పరిశ్రమను తీర్చిదిద్దడం లక్ష్యంగా పనిచేస్తామని చెప్పారు. హైదరాబాద్ ఇంటర్నేషనల్ కన్వెన్షన్ సెంటర్ (హెచ్ఐసీసీ)లో శుక్రవారం 'ఏషియన్ టెక్స్‌టైల్స్ కాన్ఫరెన్స్ 2026'(ఎటెక్స్‌కాన్)ను ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... 'శతాబ్దాలుగా కళలు, సంస్కృతి, సాంప్రదాయాల కలబోతగా తెలంగాణ వస్త్ర పరిశ్రమ నిలుస్తోంది. మన జీవన విధానంలో వస్త్ర పరిశ్రమ అంతర్భాగంగా ఉంది. నిజాం కాలంలోనే ప్రపంచం నలుమూలల నుంచి హైదరాబాద్‌కు వచ్చే వ్యాపారులు ముత్యాలు, వస్త్రాలు కొనుగోలు చేసేవారు. పోచంపల్లి ఇక్కత్ మొదలుగద్వాల చీరలు, వరంగల్ దర్రీలు, నారాయణపేట చేనేత వరకు అనేక రకాలైన వస్త్రోత్పత్తుల్లో తెలంగాణకు ఎంతో పేరు ఉంది'అని సీఎం పేర్కొన్నారు.



### పత్తి ఉత్పత్తి నాణ్యతలో అగ్రగామి

'భారత్‌తోపాటు ప్రపంచ వ్యాప్తంగా పత్తి ఉత్పత్తి, నాణ్యతలోనూ తెలంగాణ అగ్రగామిగా ఉంది. వరంగల్ కాకతీయ మెగా టెక్స్‌టైల్ పార్కులో ప్రపంచస్థాయిలో పేరొందిన సంస్థలు దుస్తుల తయారీ పరిశ్రమలను ఏర్పాటు చేశాయి. నైపుణ్యం, సంకల్పం, అత్యుత్తమ మానవ వనరులు, ప్రపంచానికి సరితూగే విధానాలతోపాటు వస్త్ర పరిశ్రమపై తెలంగాణకు దూరదృష్టి కూడా ఉంది. తెలంగాణ పత్తి చేల నుంచి లండన్, న్యూయార్క్, పారిస్, మిలాన్, టోక్యో, దుబాయ్ ఫ్యాషన్ షోల వరకు అనేక అంశాల్లో మేం కలిసి పనిచేస్తున్నాం. హైదరాబాద్ భారతదేశానికి మాత్రమే కాదు..ప్రపంచానికి కూడా సినిమా నిర్మాణ కేంద్రంగా ఎదుగుతూ హాలీవుడ్ స్థాయికి చేరింది. టాలీవుడ్, బాలీవుడ్ ఇప్పటికే హైదరాబాద్‌ను తమ నిర్మాణ కేంద్రంగా ఉపయోగిస్తున్నాయి. సినిమా రంగం ద్వారా కూడా ఫ్యాషన్ రంగాన్ని ప్రోత్సహిస్తాం. పెట్టుబడులతో వచ్చే వారికి మౌలిక సదుపాయాలు, భూమి, విద్యుత్, నీరు, ఇతర ప్రోత్సాహకాలతోపాటు వేగంగా అనుమతులు మంజూరు చేస్తాం. ప్రపంచాన్ని మార్చగలిగే స్థాయిలో తెలంగాణలో వస్త్రోత్పత్తి పరిశ్రమ వాతావరణాన్ని నిర్మిద్దాం'అని సీఎం రేవంత్‌రెడ్డి పిలుపునిచ్చారు.

### నేతన్నకు అందించే సామాజిక న్యాయం : శ్రీధర్‌బాబు

ప్రభుత్వం దృష్టిలో వస్త్రోత్పత్తి అంటే అట్టడుగున ఉన్న నేతన్నకు అందించే సామాజిక న్యాయమని మంత్రి శ్రీధర్‌బాబు పేర్కొన్నారు. 'స్వాతంత్ర్యం చరఖా, మగ్గం ద్వారా కూడా వస్తుందని మహాత్మాగాంధీ నిరూపించారు. అంతర్జాతీయ సరఫరా గొలుసులో నేతన్నలు కూలీగానే మిగిలిపోకుండా యజమానిగా ఎదగాలనే సంకల్పంతో నేత కార్మికులను ప్రోత్సహిస్తూ అండగా నిలుస్తున్నాం. ఆధునిక సాంకేతికతతో మేడిన్ తెలంగాణ బ్రాండ్‌ను విశ్వవ్యాప్తం చేసేందుకు 'న్యూ స్వదేశీ విజన్'కు శ్రీకారం చుడుతున్నాం. డిజిటల్ డిజైన్లు, అంతర్జాతీయ మార్కెట్లతో అనుసంధానం ద్వారా తెలంగాణ నేతన్నల నైపుణ్యాన్ని మిలాన్, న్యూయార్క్ వంటి అంతర్జాతీయ ఫ్యాషన్ వేదికలపైకి చేర్చాలని లక్ష్యంతో ప్రత్యేక కార్యాచరణ రూపొందించుకొని ముందుకెళ్తున్నాం'అని శ్రీధర్‌బాబు ప్రకటించారు.'తెలంగాణలో టెక్స్‌టైల్ రంగం కేవలం ఒక పరిశ్రమ మాత్రమే కాదు. వేలాది కుటుంబాల జీవనాధారం. మన సంస్కృతి, సంప్రదాయాల ప్రతిబింబం.

## పాత పేరు.. కొత్త అజెండా!

తాను స్థాపించనున్న పార్టీకి పాత పేరు, కొత్త అజెండా ఉంటుందని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత ప్రకటించారు. తెలంగాణ రాష్ట్ర సమితి (టీఆర్ఎస్) పేరు ఖాళీగా ఉందని.. దాన్ని ఎవరైనా వాడుకోవచ్చునని అభిప్రాయపడ్డారు. పార్టీ రిజిస్ట్రేషన్ కోసం ప్రత్యేకంగా ఒక టీమ్ పని చేస్తోందని తెలిపారు. శుక్రవారం జాగృతి కార్యాలయంలో మీడియాతో కవిత ఇష్టాగోష్ఠిగా మాట్లాడారు. తమ పార్టీకి బిహార్ సిద్ధాంతకర్త ఎవరూ లేరంటూ.. ఎన్నికల వ్యూహకర్త ప్రశాంత్ కిశోర్‌తో ఒప్పందాలు చేసుకునే పార్టీలపై పరోక్షంగా చెణుకులు విసిరారు. ప్రొఫెసర్ జయశంకర్ సిద్ధాంతాల ప్రకారం తమ పార్టీ నడుస్తుందన్నారు. ఆవిర్భావ సభకు ఇతర పార్టీల నేతలను ఆహ్వానించడం లేదని, వేదికపైనే తమ అజెండా చెబుతామని, యువతకు అధిక ప్రాధాన్యత ఇస్తామని కవిత వెల్లడించారు. ఎజెండా తెలియజేసిన తర్వాత పెద్దఎత్తున చేరికలు ఉంటాయని, విదేశాల్లో ఉంటున్న తెలంగాణ బిడ్డలు కూడా పార్టీలో చేరతామంటున్నారని తెలిపారు. చట్టసభల్లో మహిళా రిజర్వేషన్ తమకు గొప్ప అవకాశమని చెబుతూ.. సిద్దిపేట, గజ్వేల్ నియోజకవర్గాలు మహిళలకు రిజర్వు అయితే వాటిలో ఒకదాన్నించి పోటీ చేస్తానని చెప్పారు. బీఆర్ఎస్ నిద్రావస్థలో ఉందని, తమకు ప్రథమ శత్రువు కాంగ్రెస్సేనని.. తమ పోరాటం ఆ పార్టీపైనే ఉంటుందన్నారు. ఫ్యూచర్ సిటీ పేరుతో రేవంత్‌రెడ్డి హైదరాబాద్‌ను ఆగం చేయాలని చూస్తున్నారని, అసలు సిటీని చంపకుంటే చాలని కవిత అన్నారు. రేవంత్ రెడ్డి మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో ప్రచారంచేసి ఆ పార్టీని ఓడించారని.. ప్రస్తుతం కేరళలో ప్రచారం చేస్తున్నారని, అక్కడా కాంగ్రెస్‌ను ఓడిస్తారని ఎద్దేవా చేశారు. అమరావతి బిల్లు సందర్భంగా భద్రాచలం ఐదు గ్రామాల గురించి పార్లమెంటులో తెలంగాణ ఎంపీలు ప్రస్తావించాల్సి ఉండాల్సిందని, కానీ వారు పట్టించుకోలేదన్నారు. ప్రైవేటు విద్యాసంస్థల ఫీజుల నియంత్రణలో బీఆర్ఎస్ ప్రభుత్వం విఫలమైందని ఆరోపించి అధికారంలోకి వచ్చిన రేవంత్‌రెడ్డి.. ప్రస్తుతం ఏం చర్యలు తీసుకున్నారని కవిత ప్రశ్నించారు. విద్యాశాఖను తన వద్దే ఉంచుకున్న ముఖ్యమంత్రి ఫీజుల నియంత్రణ చట్టం ఎందుకు తీసుకురాలేదని నిలదీశారు. రాష్ట్ర ప్రభుత్వం నియమించిన విద్యాకమిషన్ అతి చెత్త నివేదిక ఇచ్చిందని.. ఫీజుల నియంత్రణకు చట్టం చేయాలనే సిఫారసు తప్ప దాంట్లో ఆమోద యోగ్యమైనది మరేదీ లేదని విమర్శించారు. రాష్ట్రంలో 12 వేల ప్రైవేటు స్కూళ్లలో 38 లక్షలమంది విద్యార్థులు చదువుతున్నారని, యాజమాన్యాలు ఒకేసారి 30 నుంచి 40 శాతం ఫీజులు పెంచి, దోపిడీకి పాల్పడుతున్నాయన్నారు. తాను బీఆర్ఎస్లో ఉన్నప్పుడు తనను నిజామాబాద్ కే పరిమితం చే సినప్పటికీ.. నారాయణ, చైతన్యలాంటి కార్పొరేట్ సంస్థలు అక్కడికి రాకుండా అడ్డుకున్నానని కవిత తెలిపారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే వేర్వేరు పేర్లతో ఆ సంస్థలు నిజామాబాద్‌కు వచ్చాయన్నారు.

## ఆ చమురు నౌక చైనాకు మళ్లింది!

న్యూఢిల్లీ: 6 లక్షల బ్యారెళ్ల ఇరాన్ చమురుతో భారత్‌కేసి బయల్దేరిన పింగ్ షన్ అనే నౌక తన ప్రయాణ దిశను ఉన్నట్టుండి చైనా వైపు మార్చుకుంది! ముందుగా నిర్దేశించిన మేరకు ఈ చమురు నౌక గుజరాత్‌లోని వదినార్ రేవుకు చేరాల్సి ఉంది. మూడు రోజులుగా నౌక ప్రయాణం వదినార్ వైపే సాగింది. అక్కడికి కొద్ది దూరంలో ఉండగా శుక్రవారం ఉన్నట్టుండి చైనాలోని డోంగ్‌యింగ్ కేసి మళ్లినట్టు నౌకల ప్రయాణాన్ని గమనించే 'కోలా డేటా'పేర్కొంది. పింగ్ షన్ తాజాగా తన గమ్యస్థానాన్ని డోంగ్‌యింగ్‌గానే చూపుతున్నట్టు తెలిపింది. ఈ నౌక గనక భారత్ చేరితే ఏడేళ్ల అనంతరం ఇరాన్ నుంచి మన దేశానికి తొలిసారి చమురు దిగుమతి జరిగేది. ఈ నౌకలోని చమురు తాలూకు క్రయ, విక్రయదార్ల వివరాలు వెల్లడి కాలేదు. ఎస్వాతిని దేశపు జెండాతో కూడిన ఈ చమురు నౌక ఈ వారం మొదట్లో భారత్‌కు బయల్దేరింది. ఇప్పుడిలా సముద్ర మధ్యంలో ఉన్నట్టుండి చైనా వైపు ఎందుకు మళ్లిందన్నది తెలియాల్సి ఉంది. బహుశా చెల్లింపుల అంశమే దీనికి ప్రధాన కారణమై ఉంటుందని కోలా అభిప్రాయపడింది. "చమురు చెల్లింపులకు సరఫరా కంపెనీలు గతంలో కనీసం 30 నుంచి 60 రోజుల గడువిచ్చేవి. కానీ పశ్చిమాసియా యుద్ధం వల్ల చమురు సరఫరా పూర్తిగా అడుగంటి డిమాండ్ చుక్కలనంటింది. దాంతో కంపెనీలు తక్షణ చెల్లింపులను డిమాండ్ చేస్తున్నాయి. అందుకు ముందుకొచ్చే దేశాలకే పెద్దపీట వేస్తున్నాయి"అని పేర్కొంది. ఇరాన్ చము రును సరఫరా చేస్తోందంటూ పింగ్ షన్ నౌకపై 2025లో అమెరికా నిషేధం విధించింది. తాజా పరిస్థితుల నేపథ్యంలో ఇరాన్ నుంచి చమురు దిగుమతులపై అమెరికా ఆంక్షలు ఎత్తేయడం తెలిసిందే. దాంతో ఇప్పటికే సముద్రంలో ఉన్న ఇరాన్ చమురు నౌకలపై మన చమురు కంపెనీలన్నీ జల్లెడ పడుతున్నాయి. ఆ క్రమంలోనే పింగ్ షన్ ఇరాన్ చమురుతో భారత్‌కేసి బయల్దేరి తాజాగా ఉన్నట్టుండి చైనా బాట పట్టింది. అయితే, చెల్లింపు సంబంధిత అంశాలు కొలిక్కి వచ్చే పక్షంలో ఈ నౌక భారత్‌కే వచ్చే అవకాశాలూ లేకపోలేదని 'కోలా'లో ప్రధాన పరిశోధకునిగా పని చేస్తున్న సుమిత్ రిటోలియా చెప్పుకొచ్చారు. చమురు కొనుగోళ్ల కోసం ప్రస్తుతం అంతర్జాతీయ మార్కెట్లో నెలకొన్న ముమ్మర పోటీకి ఈ ఉదంతం తాజా నిదర్శనమన్నారు. 2018 వరకు భారత్‌కు అతి పెద్ద చమురు ఎగుమతిదారుల్లో ఇరాన్ కూడా ఉండేది. మన చమురు దిగుమతుల్లో ఇరాన్ వాటా 11.5 శాతం దాకా ఉండేది. 2019లో ఇరాన్ చమురుపై అమెరికా ఆంక్షలు కఠినతరం చేసింది. దాంతో ఇరాన్ చమురు కొనుగోళ్లను భారత్ నిలిపేసింది.

## తెలంగాణకు నేను వ్యతిరేకం కాదు..

తెలంగాణకు తాను ఎప్పుడూ వ్యతిరేకం కాదని ఆంధ్రప్రదేశ్ సీఎం చంద్రబాబు అన్నారు. విభజన జరిగినప్పుడు రెండు రాష్ట్రాల ప్రజల మనోభావాలు దెబ్బతిన్నాయన్నారు. రెండు రాష్ట్రాల ప్రజలకు న్యాయం చేసి విభజన చేయాలని కోరామని, రాజధాని లేకుండా ఏపీని విభజించారన్నారు. తెలుగుజాతి కోసం సైబరాబాద్, హైటెక్ సిటీ నిర్మించామన్నారు. పోలవరం ముంపు మండలాలను ఏపీలో కలిపితేనే తాను ప్రమాణం చేస్తానని చెప్పానని సీఎం చంద్రబాబు చెప్పుకొచ్చారు. అమరావతికి చట్టబద్ధత బిల్లు ఆమోదించినందుకు ప్రధానికి ధన్యవాదాలు తెలిపారు. పుష్కరకాలం కింద అమరావతిని రాజధానిగా నిర్ణయించామని, అది ఇప్పుడు చట్టబద్ధత పొందిందని సీఎం పేర్కొన్నారు. ఉండవల్లిలోని తన నివాసంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో సీఎం చంద్రబాబు మాట్లాడారు. 'చాలా సంతోషంగా ఉంది. రాష్ట్ర ప్రజలకి ఒక సందేశాన్ని ఇవ్వడానికి ఈ కార్యక్రమం పెట్టాను. అమరావతిని చట్టం చేసి 12సంవత్సరాలు అయ్యింది. రాజధానిగా అమరావతిని పార్లమెంట్ ఆమోదించడం ప్రజా విజయంగా భావిస్తున్నా. పార్లమెంట్లో 10 పార్టీలు మద్దతు ఇచ్చాయి. మిగిలిన పార్టీలు పరోక్షంగా మద్దతు పలికారు. లోక్ సభలో 41 పార్టీలు ఉన్నాయి. 9 పార్టీలు రాజ్యసభలో ఉన్నాయి. అన్ని కలిపి 50 పార్టీలు. నేరుగా చాలా మంది సహకరించారు. ఒకే ఒక్క పార్టీ వైసీపీ మాత్రం ఈ రాష్ట్రానికి ద్రోహం చేసే ప్రయత్నం చేసింది. 2024 జూన్ 2 నుంచి అమరావతి రాజధానిగా శాశ్వతంగా ఉంటుంది. రాష్ట్రపతి ఆమోద ముద్రతో చట్టంగా వస్తుంది. ప్రధాని మోడీకి ధన్యవాదాలు తెలియచేస్తున్నా. ప్రధాని అన్ని విధాలుగా సహకరించారు' అని సీఎం చెప్పారు. 'అమరావతి రాజధానిగా ఉండాలని దేశ ప్రయోజనాల కోసం చాలా పార్టీలు ఆలోచించాయి. కానీ వైసీపీ మాత్రం అమరావతిని నాశనం చేయాలని చూసారు. కుట్ర దాటి అమరావతి గెలిచింది. ప్రజల ఆశలు, ఆశయాలు నెరవేరిన సందర్భం ఇది. భవిష్యత్లో ఎవరు ఏమి చెయలేని విధంగా జరిగింది. రెండు ప్రాంతాలు సమన్వయం చేయాలనీ ఆనాడు తెలియచేసా. పరిష్కారం కాకుండా విభజన జరిగింది. పోలవరం ఒక సంకల్పం. ఒక 7 మండలాలు తెలంగాణాలో కలిపారు. కానీ ఆనాడు 7 మండలాలు ఏపీకి ఇవ్వాలని ప్రధాని మోడీని కోరాను.

## అమరావతి ఇక అన్‌స్టాపబుల్.. ఇది చారిత్రాత్మకం.

తెలియజేశారు. అమరావతి ప్రస్థానంలో ప్రధాని మోడీ ప్రతీ కీలక సందర్భంలోనూ అండగాద నిలిచారని గుర్తు చేశారు చంద్రబాబు. 2015 అక్టోబర్ 22 తేదీన అమరావతికి శంకుస్థాపన చేయటంతో పాటు, 2025 మే 2న అమరావతి పునర్నిర్మాణ పనులను కూడా ప్రధాని మోడీ చేతుల మీదుగానే ప్రారంభించుకోవడం గర్వకారణమని సీఎం పేర్కొన్నారు. అమరావతికి వెన్నుదన్నుగా నిలిచిన కేంద్ర హోంమంత్రి అమిత్ షా, కేంద్ర ప్రభుత్వానికి, రాజధాని బిల్లుకు మద్దతు తెలిపిన అన్ని రాజకీయ పార్టీలకు, పార్లమెంటు సభ్యులకు ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు ధన్యవాదాలు తెలిపారు. రాష్ట్ర విభజన తర్వాత ఆంధ్రప్రదేశ్ రాజధాని లేక అనేక సవాళ్లను, అనిశ్చితిని ఎదుర్కొందని.. అలాంటి క్లిష్ట సమయంలో అమరావతి రైతులు చేసిన అమూల్యమైన త్యాగం, వారి పట్టుదల, నమ్మకం రాజధాని కలను సజీవంగా ఉంచాయని కొనియాడారు. ఇక, ఈ చారిత్రక విజయాన్ని అమరావతి రైతులకు అంకితం చేస్తున్నట్లు ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రకటించారు.



# నియోజకవర్గంలోని ప్రతి సమస్యను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళతా..

### ట్రైకార్ చైర్మన్ బొరగం శ్రీనివాసులు

### పోలవరంలో 'గ్రీవెన్స్' కార్యక్రమం..

### ప్రజల నుండి వినతుల స్వీకరించిన బొరగం శ్రీనివాసులు..

**పోలవరం ఏప్రిల్ 3( వజ్ర భారతి):** ఏలూరు జిల్లా పోలవరం మండల కేంద్రంలో శుక్రవారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ట్రైకార్ చైర్మన్ మరియు పోలవరం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ బొరగం శ్రీనివాసులు గ్రీవెన్స్ (ప్రజా వినతుల పరిష్కార వేదిక) కార్యక్రమం నిర్వహించారు. ఈ గ్రీవెన్స్ మండలంలోని పలు గ్రామాల నుండి వచ్చిన ప్రజలు బొరగం శ్రీనివాసులు కు స్వయంగా వినతులను అందజేశారు. తక్షణమే స్పందించిన బొరగం శ్రీనివాసులు పెన్షన్లు, రేషన్ కార్డులు, మరియు మౌలిక సదుపాయాలు వంటి పలు సమస్యలపై సంబంధిత అధికారులతో మాట్లాడి వాటిని త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ప్రజల సమస్యలను తీర్చడమే ధ్యేయంగా పనిచేస్తోందన్నారు. ప్రతి కార్యకర్తకు, సామాన్య పౌరుడికి తాను ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని ఆయన హామీ ఇచ్చారు. ప్రజల గొంతుకను, వారి సమస్యలను వినిపించడమే తమ లక్ష్యం అన్నారు. నియోజకవర్గంలోని ప్రతి సమస్యను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి పరిష్కారమయ్యేలా కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో పోలవరం మండల పార్టీ అధ్యక్షులు మంగిన వెంకటరమణ (కొండ), నీటి సంఘం అధ్యక్షులు పాదం ప్రసాద్, ఎస్సీ సెల్ అధ్యక్షులు యడ్ల వినోద్, సీనియర్ నాయకులు నల్ల రాంబాబు, రెల్లి కొండబాబు తదితరులు పాల్గొన్నారు..

# నేడే పత్తికొండలో వెంకటేశ్వర స్వామి ఆలయంలో జరిగే పూజలకు తరలిరండి

### వైయస్సార్సీపి జిల్లా ఉపాధ్యక్షుడు జిట్టా నగేష్ యాదవ్

### వైసీపీ మండల కన్వీనర్ అట్ల గోపాల్ రెడ్డి



**పత్తికొండ ఏప్రిల్ 03 (వజ్ర భారతి న్యూస్):** పత్తికొండ పట్టణంలో ని వెంకటేశ్వర స్వామి ఆలయములో శనివారం ఉదయం 9.000 గంటలకు మాజీ శాసన సభ్యురాలు, వైయస్సార్సీపి నియోజకవర్గ ఇన్చార్జి శ్రీమతి చెరుకులపాడు శ్రీదేవమ్మ ఆధ్వర్యంలో పూజలు నిర్వహించడం జరుగుతుంది. పవిత్రమైన తిరుమల తిరుపతి వెంకటేశ్వర స్వామి ఆలయ చైర్మన్ గా ఉన్న విఆర్ నాయుడు పరాయి మహిళల పట్ల వ్యవహరించిన తిరుపట్ల ఆయనను తొలగించేందుకు చంద్రబాబు నాయుడు కు దేవుడు బుద్ధి చెప్పాలని ఈ పూజా కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుంది. కావున వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు, అనుబంధ సంఘాల నాయకులు అందరూ హాజరై పత్తికొండ పట్టణంలోని వెంకటేశ్వర స్వామి ఆలయంలో పూజా కార్యక్రమాల్లో పాల్గొనాలని వైయస్సార్సీపీ జిల్లా ఉపాధ్యక్షులు జిట్టా నగేష్ యాదవ్ , వైసీపీ మండల కన్వీనర్ అట్లా గోపాల్ రెడ్డి కోరారు.

# పంచాయితీ పాలక వర్గానికి వీడ్కోలు



**తాళ్లపూడి, వజ్ర భారతి ఏప్రిల్ 3:** రాష్ట్ర వ్యాప్తంగా గ్రామ పంచాయతీ సర్పంచ్ (పాలకవర్గాలు) పదవీకాలం ఏప్రిల్ 2 తో ముగియడం తో మలకపల్లి గ్రామం పంచాయతీ కార్యాలయం నందు సన్మాన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం నకు ముఖ్య అతిథి ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వర్రావు, మలకపల్లి సొసైటీ చైర్మన్ జె.వి.ఎస్ చౌదరి విచ్చేసారు. నాయకులు మద్దిపాటి ప్రకాశం, గ్రామ సర్పంచ్ రాపాక రాజేశ్వరి, ఉప సర్పంచ్ మద్దిపాటి రామారావు, పంచాయతీ ఇంచార్జ్ కార్యదర్శి కె.కామేశ్వరి, వార్డు మెంబర్లు, మండల టి డి పి పార్టీ మండల అధ్యక్షుడు సిద్ధ దుర్గ ప్రసాద్, ఏ.ఎం.సి వైస్ ఛైర్మన్ రేకపల్లి మంగామణి, గెడ్డం జగజ్జీవన్ రావ్, గెడ్డం జాన్, రాపాక శ్యామ్ , గెడ్డం శ్యామ్ ప్రసాద్, ములపర్తి వీర్రాజు, పరిటాల సతీష్, గెడ్డం వినోద్, ఇండుగుమల్లి ప్రవీణ్ మరియు గ్రామ పెద్దలు తెలుగు దేశం కార్యకర్తలు పాల్గొన్నారు.

# అమరావతికి పార్లమెంట్ గ్రీన్ సిగ్నల్

## ఎంపీ సానా సతీష్ బాబు కార్యాలయంలో కూటమి నేతల సంబరాలు

**కాకినాడ రూరల్,వజ్రభారతి,ప్రతినిధి,స్టేట్ బ్యూరో,ఏప్రిల్, 3:-** ఆంధ్రప్రదేశ్ కలల రాజధాని అమరావతికి చట్టబద్ధమైన గుర్తింపు లభించడమే కాకుండా, పార్లమెంట్ సాక్షిగా ఆమోద ముద్ర పడటం రాష్ట్ర అభివృద్ధిలో ఒక కీలక మలుపుగా వక్తలు అభివర్ణిస్తున్నారు. ?ఈ శుభపరిణామాన్ని పురస్కరించుకుని కాకినాడలోని రాజ్యసభ సభ్యులు సానా సతీష్ బాబు క్యాంపు కార్యాలయంలో కార్యాలయ ఇన్చార్జ్ మేకా లక్ష్మణ్ మూర్తి ఆధ్వర్యంలో కూటమి నేతలు భారీ ఎత్తున వేడుకలు నిర్వహించారు. అమరావతిని ఏకైక రాజధానిగా నిలబెట్టడంలో కీలక పాత్ర పోషించిన ప్రధాని నరేంద్ర మోడీ, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ చిత్రపటాలకు పాలాభిషేకాలు చేస్తూ తమ కృతజ్ఞతలు చాటుకున్నారు. టీడీపీ సీనియర్ నాయకులు, మాజీ జడ్పీటీసీ నులుకుర్తి వెంకటేశ్వరరావు, జిల్లా ప్రధాన కార్యదర్శి పెంకే శ్రీనివాస్ బాబా, సీనియర్ నాయకులు డాక్టర్ చప్పడి వెంకటేశ్వరరావు, విపై దాసు, ఏటుకూరి నాగమణి ఈ కార్యక్రమంలో పాల్గొని కేక్ కట్ చేసి, మిఠాయిలు పంచుతూ కార్యకర్తల్లో ఉత్సాహాన్ని నింపారు. ఈ సందర్భంగా




నేతలు మాట్లాడుతూ, అమరావతికి లభించిన ఈ చట్టబద్ధతతో రాష్ట్రానికి పెట్టుబడుల ప్రవాహం పెరుగుతుందని, తద్వారా నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు మెండుగా లభిస్తాయని ఆశాభావం వ్యక్తం చేశారు. గత కొన్ని ఏళ్లుగా నెలకొన్న అనిశ్చితి తొలగిపోవడంతో ఏపీ అభివృద్ధి ఇక పరుగులు తీస్తుందని ధీమా వ్యక్తం చేశారు. కార్యక్రమంలో నాయకులు అంకంరెడ్డి రాము నాయుడు, అప్పికొండ వివి నరసింహస్వామి, జున్నూరి బాబ్జి, కామాడి దశరథ్, గింజల శ్రీనివాసరావు, ఆనంద్ న్యూటన్, పబ్బినీడి అజయ్ కుమార్, పుల్ల మురళి, బర్ల శ్రీనివాస్, బీజేపీ నాయకులు కర్రి సత్యనారాయణ రాజు, సానా సతీష్ బాబు ఫౌండేషన్ చైర్మన్ తలాటం హరీష్, ఐ టీడీపీ నాయకులు పాలిక సతీష్, పెద్ద సంఖ్యలో మహిళలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# దళితులపై దాడులు పెరిగాయని బహుజన్ సమాజ్ పార్టీ ఆగ్రహం

### నర్సీపట్నం ఘటనపై తీవ్ర ఖండన


### బాధ్యులపై తక్షణ చర్యలు తీసుకోవాలని డిమాండ్

**జగంపేట,వజ్రభారతి,ప్రతినిధి,స్టేట్ బ్యూరో,ఏప్రిల్, 3:-** కాకినాడ జిల్లా జగ్గంపేట మండలం జగ్గంపేటలోని బహుజన్ సమాజ్ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన పత్రికా సమావేశంలో పార్టీ నాయకులు దళితులపై జరుగుతున్న దాడులను తీవ్రంగా ఖండించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత దళితులపై దాడులు మరింత పెరిగాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, అధికారులే దళితులపై దాడులకు పాల్పడటం అత్యంత దురదృష్టకరమని విమర్శించారు. అనకాపల్లి జిల్లా నర్సీపట్నం మూడో వార్డులో జరిగిన ఘటనను ప్రస్తావిస్తూ, పండుగ సంబరాల్లో డప్పు కొడుతున్న ఎస్సీ కాలనీకి చెందిన మైలపల్లి దాసును పోలీసులు సమక్షంలోనే సీఐ, ఎస్ఐ, కానిస్టేబుళ్లు ఉన్నప్పటికీ చెంప చెళ్లుమని కొట్టడం దళితులను అవమానించడమే కాకుండా వారి మనోభావాలను దెబ్బతీసే చర్యగా పేర్కొన్నారు. ఇలాంటి ఘటనలు ఈ రాష్ట్రంలో పెరుగుతున్నాయని, అధికారంలో ఉన్నామని ఎవరూ ఏమీ చేయలేరనే ధైర్యంతో దళితులను లక్ష్యంగా చేసుకుని నాయకులు, కార్యకర్తలు హింసకు పాల్పడుతున్నారని ఆరోపించారు. ఈ ఘటనపై బహుజన్ సమాజ్ పార్టీ తీవ్రంగా స్పందిస్తూ, బాధ్యులపై కఠిన



చర్యలు తీసుకోవాలని, ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా సంబంధిత నాయకులను వెంటనే పదవుల నుంచి తొలగించాలని డిమాండ్ చేశారు. ఈ డిమాండ్‌ను బహుజన్ సమాజ్ పార్టీ కాకినాడ జిల్లా అడ్వైజర్ మరియు జగ్గంపేట నియోజకవర్గ ఇన్‌చార్జి జుత్తుక నాగేశ్వరరావు డిమాండ్ చేశారు.

# అమీనాబాద్ గ్రామంలో శ్రీ అభయాంజనేయ స్వామి రథోత్సవం





**తుగ్గలి ఏప్రిల్ 3 (వజ్ర భారతి న్యూస్):** తుగ్గలి మండలం పరిధిలోని అమీనాబాద్ గ్రామంలో శుక్రవారం శ్రీ అభయాంజనేయ స్వామి రథోత్సవ వేడుకలు భక్తిశ్రద్ధలతో అంగరంగ వైభవంగా జరిగాయి. ఉదయం నుంచే ఆలయంలో ప్రత్యేక పూజలు, అభిషేకాలు, అలంకరణలు నిర్వహించి స్వామివారిని శోభాయమానంగా తీర్చిదిద్దారు. సాయంత్రం జరిగిన ఈ రథోత్సవాన్ని వీక్షించేందుకు పరిసర ప్రాంతాల నుంచి భక్తులు తరలివచ్చారు. వేదమంత్రాల నడుమ పూజలు నిర్వహించిన అనంతరం స్వామివారిని అలంకరించిన రథంపై ఊరేగించారు. భక్తులు "జై శ్రీరామ్", "అంజనేయ స్వామి కి జై" నినాదాలతో రథాన్ని లాగుతూ తమ భక్తిని చాటుకున్నారు. రథోత్సవం సందర్భంగా గ్రామ వీధులు భక్తి గానాలతో మార్మోగాయి. భజన బృందాలు, మేళతాళాలు వేడుకలకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. గ్రామస్తులు అన్నదాన కార్యక్రమాలు నిర్వహించి భక్తులకు ప్రసాదాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా తుగ్గలి పోలీసులు బందోబస్తు నిర్వహించారు. నిర్వాహకులు రథోత్సవం భక్తుల కోలాహల మధ్య విజయవంతంగా ముగిసింది. ఇలాంటి రథోత్సవాలు భక్తుల్లో ఆధ్యాత్మిక భావాన్ని పెంపొందిస్తూ గ్రామంలో ఐక్యతను పెంచుతున్నాయని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బైరాపు విజయలక్ష్మి, మాజీ ఎంపీపీ ఎంబాయ్ భూలక్ష్మి, టిడిపి నాయకులు బైరాపు మధుబాబు చౌదరి, సతీష్ చౌదరి, వైయస్సార్సీపి రైతు విభాగపు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎంబాయ్ రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.



# తుగ్గలి మండలాన్ని కరువు మండలంగా ప్రకటించాలి


### హంద్రీనీవా కాలవ నుండి రెండు టీఎంసీల ప్రాజెక్టు నిర్మించాలి

### పత్తికొండ నియోజకవర్గం బిజెపి నాయకులు తుగ్గలి నవీన్ రెడ్డి

**తుగ్గలి ఏప్రిల్ 03(వజ్ర భారతి న్యూస్):** తుగ్గలి మండలంలో గత ఖరీఫ్ సీజన్లో అధిక వర్షాలు నేపథ్యంలో భారీగా నష్టపోయిన తుగ్గలి మండల రైతాంగాన్ని ఆదుకునేందుకు మండలాన్ని కరువు మండలం గా ప్రకటించాలని పత్తికొండ నియోజకవర్గం బిజెపి నాయకులు తుగ్గలి నవీన్ రెడ్డి, డిమాండ్ చేశారు. తుగ్గలి మండలంను కరువు మండలం గా ప్రకటించాలని డిమాండ్ చేశారు . ఈ సందర్భంగా బిజెపి నాయకులు తుగ్గలి నవీన్ రెడ్డి మాట్లాడుతూ, గత వ్యవసాయ సీజన్ లో ముఖ్యంగా ఖరీఫ్ సీజన్ నందు ఆగస్టు మాసం నుండి అక్టోబర్ నెల వరకు అతివృష్టి నేపథ్యంలో ఖరీఫ్ సీజన్లో పంటలు తీవ్రంగా దెబ్బతిన్నాయని ఆయన పేర్కొన్నారు ఎకరాకు 8 నుండి 10 కింటాలు రావలసిన పత్తి మూడు నాలుగు క్వింటాలకే పరిమితమైందని అదేవిధంగా ఇతర వాణిజ్య పంటలు, వేరుశనగ, కంది ,ఆముదము జొన్న, మొక్కజొన్న వంటి పంటల దిగుబడి భారీగా పడిపోయిందని పెట్టుబడులు మాత్రం వేలకు వేలు పెట్టి దిగుబడి లేక రైతులు తీవ్రంగా నష్టపోయారని తెలిపారు. కావున ప్రభుత్వం స్పందించి తుగ్గలి మండలాన్ని కరువు మండలం గా ప్రకటించి రైతుకు పంట నష్టపరిహారం చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు. హంద్రీనీవా కాలువకు నుండి సాగునీరు వస్తున్న రెండు టీఎంసీల ప్రాజెక్టు నిర్మించాలని కార్యాచరణ చేపట్టాలని దీని నుండి 20 గ్రామాలు రైతులు బాగుపడతారు అని బిజెపి నాయకులు తుగ్గలి నవీన్ రెడ్డి డిమాండ్ చేశారు,పంట కాలువలు లేని నేపథ్యంలో రైతులందరికీ సాగునీరు రావడంలేదని ఇది ప్రభుత్వం గమనించాలని ఆయన కోరారు. వాస్తవ పరిస్థితుల్లో గమనించి తుగ్గలి మండలాన్ని కరువు మండలంగా ప్రకటించాలని ఆయన డిమాండ్ చేశారు,

# మలకపల్లి పంచాయితీ స్పెషల్ ఆఫీసర్ గా డిప్యూటీ ఎంపిడిఓ వీరన్న

**తాళ్లపూడి, వజ్ర భారతి ఏప్రిల్ 3:** పంచాయతి సర్పంచ్(పాలకవర్గాలు ) పదవికాలం ముగియటం తో జిల్లాలో వివిధ పంచాయతీలకు ప్రత్యేక అధికారులను నియమించుటలో భాగంగా మలకపల్లికీ కేటాయించిన తాళ్లపూడి మండలం డిప్యూటీ ఎంపీడీఓ కె.ఎస్. వీరన్న పంచాయతీ కార్యాలయంలో బాధ్యతలు తీసుకున్నారు. సెక్రటరి కె. కామేశ్వరి గ్రామ నాయకులు మద్దిపాటి ప్రకాశం మద్దిపాటి రామారావు, ఏ.ఎం.సి డైరెక్టర్ మద్దూకూరి శ్యాంసుందర్, రాగు చిన్నబ్బులు, ఇమ్మణ్ణి రాధాకృష్ణ, చెరుకూరి వెంకట్రావు, మద్దూకూరి జానకి రామయ్య, మద్దూకూరి ఎర్రబ్బులు, గెడ్డం జగ్జీవన్ రావు, గెడ్డం చినబాబు (జాన్ ), పంచాయతీ సిబ్బంది రాము, సచివాలయం ఉద్యోగులు నాగేంద్ర, సాయి పాల్గొన్నారు.



# నేమాం గ్రామంలో గుడ్ ఫ్రైడే సిలువ యాత్ర

## ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించిన పాస్టర్ రె.కె జార్జి బాబు





**కాకినాడ రూరల్,వజ్రభారతి,ప్రతినిధి,స్టేట్ బ్యూరో,ఏప్రిల్, 3:-** కాకినాడ రూరల్ మండలం నేమాంలో రెవ కె జార్జిబాబు సీయోను ప్రార్థన మందిరము నేమాం కాకినాడ రూరల్ లో గుడ్ ఫ్రైడే సందర్భంగా గ్రామంలో సిలువ యాత్ర కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా పాస్టర్ రెవరెండ్ కే. జార్జి బాబు మాట్లాడుతూ యేసుక్రీస్తు సిలువ మరణాన్ని, మానవాళి కోసం ఆయన చేసిన త్యాగాన్ని స్మరించుకుంటూ క్రైస్తవులు అత్యంత భక్తిశ్రద్ధలతో జరుపుకునే పవిత్ర దినం. ఈ రోజున చర్చిలలో ప్రత్యేక ప్రార్థనలు, ఉపవాసాలు, సిలువ మార్గం ప్రదర్శనలు, మరియు యేసు పలికిన చివరి ఏడు మాటలపై ధ్యానం వంట విషయాలపై క్రైస్తవ సోదరులకు గ్రామమంతా తెలియజేయడం జరిగిందని అలాగేనిశ్శబ్ద మరియు గంభీరమైన ఆరాధనలు ఇది ఉత్సాహపూరిత వేడుక కాదు, క్రీస్తు శ్రమలను గుర్తుచేసుకుంటూ దుఃఖం, పశ్చాత్తాపంతో కూడిన ప్రార్థన సమయం. చర్చి గంటలను నిశ్శబ్దం చేస్తారు లేదా తక్కువగా మోగిస్తారు. సిలువ ఆరాధన సిలువను గౌరవించడం మరియు క్రీస్తు సిలువ మరణం ద్వారా పొందిన విమోచనను ధ్యానించడం.ఏడు చివరి మాటల ధ్యానం గూర్చి యేసు సిలువపై ఉన్నప్పుడు పలికిన ఏడు మాటలపై ప్రత్యేక ప్రసంగాలు, ఆరాధనలు జరుగుతాయి.ఉపవాసం మరియు ప్రార్థనలు క్రైస్తవులు ఈ రోజున ఉపవాసం ఉండి, ప్రార్థనలో గడుపుతారు.ప్రత్యేక ప్రార్థనలు: మధ్యాహ్నం 12 నుండి 3 గంటల వరకు (యేసు సిలువపై ఉన్న సమయం) ప్రత్యేక ఆరాధనలుగుడ్ ఫ్రైడే క్రీస్తు త్యాగం ద్వారా లభించిన నిత్యజీవాన్ని, ప్రేమను గుర్తు చేయడం జరిగిందని ఈ రోజున చర్చిలలో ఆరాధన కార్యక్రమాలు మరియు ప్రార్థనలు నిర్వహించడం జరిగిందని పాస్టర్ తెలియజేశారు.

# ఆంధ్రప్రదేశ్ ఆర్చరర్లకు శుభాకాంక్షలు తెలిపిన శాప్ డైరెక్టర్ కొవ్వాసు జగదీశ్వరి



**పోలవరం (వజ్ర భారతి) ఏలూరు జిల్లా ఇంచార్జ్ ఏప్రిల్03:** 2026 మార్చి 25 నుండి ఏప్రిల్ 3 వరకు ఛత్తీస్‌గఢ్ రాష్ట్రంలో నిర్వహించిన తొలి ఖేలో ఇండియా ట్రైబల్ గేమ్స్‌లో ఆంధ్రప్రదేశ్‌కు చెందిన ఆర్చర్లు అద్భుత ప్రతిభ కనబర్చారు. ఉమెన్ కాంపౌండ్ వ్యక్తిగత విభాగంలో బి. ప్రియ వైష్ణవి స్వర్ణ పతకం సాధించగా, మిక్స్ కాంపౌండ్ విభాగంలో బి. ప్రియ వైష్ణవి మరియు జి. బైరాగి నాయుడు రజత పతకాన్ని కైవసం చేసుకున్నారు. ఈ విజయాలతో రాష్ట్రానికి గర్వకారణంగా నిలిచారు.ఈ సందర్భంగా శాప్ డైరెక్టర్ కొవ్వాసు జగదీశ్వరి ఈ ఇద్దరు క్రీడాకారులను అభినందిస్తూ, వారి కృషి మరియు పట్టుదల ప్రశంసనీయం అని పేర్కొన్నారు. భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించి రాష్ట్రానికి మరింత కీర్తి తీసుకురావాలని ఆకాంక్షించారు.

# జగ్గంపేట గ్రామపంచాయతీ ప్రత్యేక అధికారిగా చంద్రశేఖర్

జగ్గంపేట,వజ్రభారతి,ప్రతినిధి, జగ్గంపేట నియోజకవర్గ ఇంచార్జ్, ఏప్రిల్, 03:- సర్పంచుల పదవీకాలం ముగియడంతో రాష్ట్రవ్యాప్తంగా గ్రామ పంచాయతీలకు అధికారులను ప్రత్యేక అధికారులుగా నియమించారు. ఈ క్రమంలో జగ్గంపేట గ్రామపంచాయతీ ప్రత్యేక అధికారిగా జగ్గంపేట మండల అభివృద్ధి అధికారి ఏ.వి.ఎస్. చంద్రశేఖర్ శుక్రవారం ఉదయం బాధ్యతలు స్వీకరించారు.ఈ సందర్భంగా పంచాయతీ కార్యదర్శి జి. శివ ఆయనకు పుష్పగుచ్ఛం అందజేసి మర్యాదపూర్వకంగా స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో జగ్గంపేట ఉప మండల అభివృద్ధి అధికారి, పంచాయతీ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.



# గుడ్ ఫ్రైడే సందర్భంగా మురళీకృష్ణం రాజును కలిసిన పాస్టర్లు

## క్రీస్తు పునరుత్థాన మహోత్సవానికి ఆహ్వానం




**ప్రత్తిపాడు,వజ్రభారతి,ప్రతినిధి, స్టేట్ బ్యూరో,ఏప్రిల్, 3:-** కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గం పత్తిపాడు మండలం ధర్మవరం గ్రామంలో గుడ్ ఫ్రైడే సందర్భంగా ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. ఈ సందర్భంగా ముదునూరి మురళీకృష్ణం రాజు నివాసంలో ప్రత్తిపాడు నియోజకవర్గానికి చెందిన పాస్టర్లు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ నెల 05వ తేదీన నిర్వహించనున్న 19వ వార్షిక క్రీస్తు పునరుత్థాన మహోత్సవానికి ముఖ్య అతిథిగా హాజరుకావాలని పాస్టర్లు ముదునూరి మురళీకృష్ణం రాజు ని ఆహ్వానించారు. ఈ మహోత్సవాన్ని పాస్టర్ రెవ. బి. జోసఫ్ ఆధ్వర్యంలో విశేషంగా, ఆధ్యాత్మిక ఉత్సాహంతో నిర్వహించను న్నట్లు వివరించారు. ఈ వేడుకలకు వేలాది మంది విశ్వాసులు హాజరయ్యే అవకాశముం దని, ప్రత్యేక ప్రార్థనలు, సువార్త బోధనలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో పాస్టర్ జిల్లా అడ్వెంచర్ రెవ. అబ్రహం సామ్యూల్, రీజినల్ చైర్మన్ రెవ. గుడాల ప్రభాకర్ , జిల్లా అడ్వెంచర్ కమిటీ సభ్యులు వల్లూరి రత్నం , మండల అడ్వెంచర్ ఏబీసీడీ ప్రసాద్ , మాజీ అధ్యక్షులు ఒకసీమ, తాటిపర్రి పాస్టర్ జి. ప్రేమనంద్, చ్. జోషావా మరియు ప్రత్తిపాడు నియోజకవర్గంలోని పాస్టర్లు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.ముదునూరి మురళీకృష్ణం రాజు ఈ సందర్భంగా మాట్లాడుతూ, గుడ్ ఫ్రైడే అనేది ప్రేమ, త్యాగం, క్షమా భావానికి ప్రతీక అని అన్నారు. యేసుక్రీస్తు మనుషుల కోసం చేసిన త్యాగం ప్రతి ఒక్కరికీ ఆదర్శమని, సమాజంలో శాంతి, ఐక్యత, సేవాభావం పెంపొందించుకోవాల్సిన అవసరం ఉందని సూచించారు. పునరుత్థాన మహోత్సవం విశ్వాసులకు ఆధ్యాత్మిక బలాన్ని అందించడమే కాకుండా, ఆశ మరియు నమ్మకానికి ప్రతీకగా నిలుస్తుందని పేర్కొన్నారు.అలాగే ఆయన మాట్లాడుతూ, మత భేదాలు లేకుండా ప్రతి ఒక్కరూ పరస్పర గౌరవంతో, సౌభ్రాతృత్వంతో జీవించాలని, సమాజంలో మంచి విలువలను పెంపొందించేందుకు ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు ఎంతో దోహదపడతాయని అన్నారు. పాస్టర్లు నిర్వహిస్తున్న సేవా కార్యక్రమాలను అభినందిస్తూ, విద్య, ఆరోగ్యం, సామాజిక సేవా రంగాల్లో వారి పాత్ర ప్రశంసనీయమని కొనియాడారు.ఈ మహోత్సవానికి తాను తప్పకుండా హాజరవుతానని హామీ ఇచ్చిన మురళీకృష్ణం రాజు, కార్యక్రమం విజయవంతం కావాలని ఆకాంక్షించారు. అవసరమైన సహకారం అందించేందుకు సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో కొత్తపల్లి వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకులు కోన బాబ్జి, డాక్టర్ ఎడ్ల సత్యనారాయణ, కోలా తాతబాబు, బొల్లు నాగేశ్వరరావు, జువ్వల దొరబాబు, దాడి పుత్రయ్య తదితర ప్రముఖులు పాల్గొన్నారు.సమావేశం అనంతరం పాస్టర్లు, నాయకులు పరస్పరం అభినందనలు తెలియజేసుకొని, మతసామరస్యానికి ప్రతీకగా ఈ సమావేశం నిలిచిందని పేర్కొన్నారు. గ్రామంలో స్నేహపూర్వక వాతావరణంలో ఈ కార్యక్రమం విజయవంతంగా ముగిసింది.

# అమరావతికి శాశ్వత రాజధాని హోదా

## బిజెపి నాయకుల హర్షం, ప్రజల్లో ఆనందోత్సాహం



**గొల్లప్రోలు,వజ్రభారతి,ప్రతినిధి,స్టేట్ బ్యూరో,ఏప్రిల్, 3:-** ఆంధ్రప్రదేశ్‌కు శాశ్వత రాజధానిగా అమరావతిని ఆమోదిస్తూ కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంపై రాష్ట్రవ్యాప్తంగా హర్షాతిరేకం వ్యక్తమవుతోంది. ఈ నేపథ్యంలో గొల్లప్రోలు బిజెపి కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో బిజెపి అధ్యక్షుడు చిట్టా మధు ముఖ్య అతిథిగా పాల్గొని తన అభిప్రాయాలను వెల్లడించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, 2014 నుండి ఆంధ్రప్రదేశ్‌లోని సుమారు 5 కోట్ల ప్రజల కలగా ఉన్న అమరావతికి చట్టబద్ధత కల్పించే రాజధాని బిల్లును లోక్‌సభ ఏకగ్రీవంగా ఆమోదించడం చారిత్రాత్మక ఘట్టమని అన్నారు. దేశవ్యాప్తంగా అన్ని పార్టీల మద్దతుతో ఈ బిల్లు ఆమోదం పొందడం ద్వారా అమరావతి రాజధాని అంశం ఒక స్పష్టతకు వచ్చిందని తెలిపారు.అమరావతిని శాశ్వత రాజధానిగా ప్రకటించడం వల్ల రాష్ట్ర ప్రజలకు ఒక స్థిరత్వం, అభివృద్ధికి ఒక స్పష్టమైన దిశ లభించిందన్నారు. ఎన్నో సంవత్సరాలుగా రాజధాని విషయంలో ఏర్పడిన అనిశ్చితి తొలగి, ప్రజలు చీకటి నుండి వెలుగులోకి వచ్చినట్లుగా భావిస్తున్నారని ఆయన పేర్కొన్నారు.గత ప్రభుత్వంలో మూడు రాజధానుల పేరిట తీసుకున్న నిర్ణయాలు ప్రజల్లో గందరగోళాన్ని సృష్టించాయని, అభివృద్ధి ప్రక్రియను మందగింపజేశాయని విమర్శించారు. రాష్ట్రానికి ఒకే రాజధాని అవసరం లేదని ప్రచారం చేసిన నాయకులకు ప్రజలు ఈ నిర్ణయం ద్వారా గట్టి సమాధానం ఇచ్చారని వ్యాఖ్యానించారు.2014లో అమరావతి శంకుస్థాపన చేసిన దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ని ఈ సందర్భంగా ప్రత్యేకంగా అభినందిస్తూ, ఆయన దూరదృష్టి ఫలితమే ఈ రోజు సాధ్యమైందని తెలిపారు. అలాగే రాష్ట్ర అభివృద్ధి కోసం కృషి చేస్తున్న ముఖ్యమంత్రి ఎన్ . చంద్రబాబు నాయుడు కి, ప్రజల ఆశయాలకు అండగా నిలుస్తున్న ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కి హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.అమరావతి రాజధాని నిర్మాణం వేగవంతం చేయడం ద్వారా రాష్ట్రానికి పెట్టుబడులు, ఉపాధి అవకాశాలు పెరుగుతాయని, విద్య, ఆరోగ్యం, మౌలిక వసతులు అభివృద్ధి చెందుతాయని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు. రైతులు తమ భూములను ఇచ్చి రాజధాని నిర్మాణానికి సహకరించిన త్యాగాలను ఎప్పటికీ మరిచిపోలేమని, వారికి న్యాయం జరిగేలా ప్రభుత్వం కృషి చేయాలని కోరారు.ఇకపై అమరావతిని ప్రపంచ స్థాయి రాజధానిగా తీర్చిదిద్దేందుకు కేంద్ర--రాష్ట్ర ప్రభుత్వాలు సమన్వయంతో పనిచేయాలని, యువతకు ఉద్యోగాలు, వ్యాపార అవకాశాలు పెరిగేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు. సమావేశం అనంతరం నాయకులు మిఠాయిలు పంచుకొని సంబరాలు జరుపుకున్నారు.

# ఏలేరు జలాశయాన్ని పరిశీలించిన జిల్లా కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిరప్రసాద్..

## రాష్ట్ర ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు జిల్లాను అభివృద్ధి పథంలో నడిపించేందుకు కృషి..



**ఏలేశ్వరం,వజ్రభారతి,ప్రతినిధి,స్టేట్ బ్యూరో,ఏప్రిల్, 3:-** రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల ప్రకారం కాకినాడ జిల్లాను అన్ని విధాల అభివృద్ధి పథంలో నడిపించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ పేర్కొన్నారు. శుక్రవారం ఏలేశ్వరంలోని ఏలేరు జలాశయాన్ని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిర ప్రసాద్.. సంబంధిత ఇంజనీరింగ్ అధికారులతో కలిసి పరిశీలించారు. జలాశయంలోని ప్రస్తుత నీటి సామర్థ్యం, ఏలేరు జలాశయం నుంచి తాగునీటి సరఫరా, పోలవరం ఎల్ఎంసి ద్వారా వచ్చే నీళ్లు, పంటకు దిగువకు విడుదల చేస్తున్న నీరు, రోజువారి మెయింటినెన్స్ వంటి వివరాలను ఇంజనీరింగ్ అధికారులతో మాట్లాడి వివరంగా అడిగి తెలుసుకున్నారు. అనంతరం అక్కడ ఉన్న పవర్ హౌస్ ను పరిశీలించి, పని తీరును అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఏలేరు జలాశయానికి వెళ్లే రహదారికి ఇరువైపులా ఉపాధి హామీ పని ద్వారా శుభ్రం చేయించాలని జిల్లా కలెక్టర్.. ఎంపీడీవోకు సూచించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిర ప్రసాద్ మాట్లాడుతూ.. కాకినాడ జిల్లా కలెక్టర్ గా బాధ్యతలు స్వీకరించిన తరువాత తొలిసారిగా క్షేత్రస్థాయి పర్యటనలో భాగంగా నేడు ఏలేరు జలాశయాన్ని పరిశీలించడం జరిగిందన్నారు. ఏలేరు జలాశయం నీటి సామర్థ్యం, తాగునీటి సరఫరా, పోలవరం ఎల్ఎంసీ ద్వారా వస్తున్న నీటి వివరాలు, దిగువకు విడుదల చేస్తున్న సాగునీటి వివరాలను స్థానిక ఇంజనీరింగ్ అధికారులను అడిగి తెలుసుకోవడం జరిగిందన్నారు. ప్రతియేటా దిగువకు 60 వేల హెక్టార్లకు అవసరమైన నీటిని విడుదల చేయడం జరుగుతుందని రోజువారి మైఇంటినెన్స్ కు సంబంధించి ఇంజనీరింగ్ అధికారులకు తన దృష్టికి తీసుకొచ్చిన అంశాలకు సంబంధించి చర్యలకు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేయడం జరుగుతుంది ఆయన తెలిపారు. గౌరవ రాష్ట్ర ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు జిల్లాను అభివృద్ధి దశగా నడిపించే చర్యలో భాగంగా నేడు క్షేత్రస్థాయి పరిశీలన చేసినట్లు ఆయన వివరించారు. ఈ పరిశీలనలో జిల్లా కలెక్టర్ వెంట ఏలేశ్వరం తహసీల్దార్ కె.కుసరాజు, ఎంపీడీవో వర్మ; ఏలేరు జలాశయం ఈఈ కాశీ వెంకటేశ్వరరావు, డీఈలు డి. శ్యాంప్రసాద్, తమ్మయనాయుడు, వర్క్ ఇన్స్పెక్టర్ జి నాగ వెంకటేశ్వరరావు ఇతర అధికారి తదితరులు పాల్గొన్నారు.

# లోక క్షేమం కోరుతూ తాళ్లపూడి లో సిలువ యాత్ర



**తాళ్లపూడి, వజ్ర భారతి ఏప్రిల్ 3 :** ప్రేమ త్యాగంతో శిలువ వేయబడిన యేసయ్యను లోక క్షేమం కోసం స్మరించుకుంటూ తాళ్లపూడి మండలం వేగేశ్వరపురం ఆర్.సి.ఎం చర్చి ఫాథర్ జాన్ ఆధ్వర్యంలో గుడ్ ఫ్రై డే సందర్భంగా సిలువ యాత్ర చేపట్టారు. తాళ్లపూడి లోని విక్టరీ బజారు సెంటర్ వద్ద నుండి వేగేశ్వరపురం లోని గోధావరి నది తీరం లో గల గోధావరి మేరీ మాత ఆలయం వరకు సిలువ యాత్ర సాగింది. క్రీస్తు భక్తులు పాటలతో, ప్రార్ధనలు చేసుకుంటూ తాళ్లపూడి నుండి వేగేశ్వరపురం మీదుగా సాగింది.




## డాక్టర్ బిల్లీ గ్రహంకు శుభాకాంక్షలు తెలిపిన పొట్ల సురేష్

**తణుకు, వజ్రభారతి, ఏప్రిల్ 3:** తణుకు బాలాజీ ఆస్పటల్ ప్రారంభోత్సవం సందర్భంగా హాస్పిటల్ అధినేత డాక్టర్ బిల్లీ గ్రహం ని మర్యాదపూర్వకంగా కలిసిన ఆల్ ఇండియా పూలే అంబేద్కర్ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు న్యాయవాది పొట్ల సురేష్ ఈ సందర్భంగా సురేష్ మాట్లాడుతూ జిల్లాలనే కాకుండా రాష్ట్ర రాష్ట్రవ్యాప్తంగా అనేక ఫ్రీ మెడికల్ క్యాంపులు పెట్టిచ్చి అనేకమైందికి ఉచితంగా వైద్యం చేసిన మహానుభావుడు డాక్టర్ బిల్లీ గ్రహంని ఈ విధంగా హాస్పటల్ కట్టుకుని మరింత మందికి వైద్యం అందించాలని సురేష్ మాట్లాడారు. ఈ సందర్భంగా సురేషు రమేష్ బొకే ఇచ్చి అభినందనలు తెలియజేశారు.

## ఎన్టీఆర్ పార్కు అభివృద్ధి పనులకు శ్రీకారం

### రూ. 94.50 లక్షలతో మొదటి విడత పనులు

### తణుకు ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణ వెల్లడి



**తణుకు, వజ్రభారతి, ఏప్రిల్ 03:** తణుకు పట్టణంలోని ఎన్టీఆర్ పార్కు అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టినట్లు తణుకు ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణ తెలిపారు. రూ. 94.50 లక్షల మున్సిపల్ సాధారణ నిధులతో మొదటి విడత పనులను ఈనెల 5న ప్రారంభించడానికి సన్నాహాలు చేస్తున్నట్లు చెప్పారు. ఈమేరకు శుక్రవారం ఎమ్మెల్యే రాధాకృష్ణ ఒక ప్రకటన విడుదల చేశారు. గతంలో స్వర్ణ ఆంధ్ర-- స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా తణుకు పట్టణానికి విచ్చేసిన సమయంలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఎన్టీఆర్ పార్కు అభివృద్ధికి హామీ ఇచ్చినట్లు గుర్తు చేశారు. సీఎం చంద్రబాబు ఇచ్చిన హామీకు అనుగుణంగా 9వ వార్డులో ఎన్టీఆర్ పార్కు మొదటి విడత అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టినట్లు తెలిపారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పార్కుల అభివృద్ధికి చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఇందులో భాగంగానే తణుకు పట్టణ పరిధిలోని మున్సిపల్ పార్కులను ప్రణాళిక బద్ధంగా అభివృద్ధి చేస్తున్నట్లు వెల్లడించారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, మంత్రి నారా లోకేష్, దేశ ప్రధాని నరేంద్రమోదీ నేతృత్వంలో రాష్ట్ర అభివృద్ధిలో నాలుగు స్తంభాలుగా ఒక పక్క సంక్షేమం, అభివృద్ధి చేస్తూ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలోకి తీసుకెళుతున్నారని అన్నారు. గత ప్రభుత్వం నిర్లక్ష్యం చేసిన రోడ్లు నిర్మాణం దృష్టి సారించిన కూటమి ప్రభుత్వం రాబోయే ఏడాదిలో రాష్ట్రంలో గుంతలు లేని రోడ్లు నిర్మించడానికి చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. తణుకు నియోజకవర్గంలో సైతం దాదాపు అన్ని రోడ్లు నిర్మించేందుకు ప్రణిళికలు చేసినట్లు ఎమ్మెల్యే రాధాకృష్ణ వివరించారు.

# ఆంధ్రుల కలల రాజధాని అమరావతికి చట్టబద్ధత





### పార్లమెంట్ ఉభయ సభలలో ఆమోదం.


### ఎన్డీఏ భాగస్వామ్య పక్షాలకు ఎమ్మెల్యే కృతజ్ఞతలు.

### తునిలో ఎమ్మెల్యే దివ్య ఆధ్వర్యంలో విజయోత్సవ ర్యాలీ.

**కోటనందూరు, ఏప్రియల్ 03, వజ్రభారతి (అల్లు అప్పలకొండ). :** ఆంధ్రుల కల సాకారం చేస్తూ రాజధాని అమరావతికి చట్టబద్ధత కల్పించిన ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, ఐటీ మంత్రి నారా లోకేష్ లకు ప్రభుత్వ విఫ్ యనమల దివ్య కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్ర అసెంబ్లీ తీర్మానంకు అనుగుణంగా పార్లమెంటు ఉభయ సభలు అమరావతికి చట్టబద్దత కల్పించడంపై హర్షం వ్యక్తం చేసిన ఆమె ఇందుకు పరిపూర్ణ మద్దతు ఇచ్చిన ఎన్డీయే భాగస్వామ్య పక్షాలకు ధన్యవాదాలు తెలిపారు. రాజధాని అమరావతికి చట్టబద్దత కలగడంతో ఎమ్మెల్యే యనమల దివ్య సారధ్యంలో తుని పట్టణంలో అమరావతి సంబరాలు అంబరాన్నంటాయి. తుని నియోజకవర్గ కూటమి ఆధ్వర్యంలో జరిగిన అమరావతి విజయోత్సవ వేడుకకు ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎమ్మెల్యే యనమల దివ్యకు తుని కూటమి కార్యాలయం వద్ద జై అమరావతి ప్లై కార్డులతో కూటమి శ్రేణులు ఘనస్వాగతం పలికారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే రాజా అశోక్ బాబు సీనియర్ నేత యనమల రాజేష్ లతో కలిసి సాయి నగర్ లో గల సాయిబాబా టెంపుల్ లో ప్రత్యేక పూజలు చేశారు. అక్కడ నుంచి అమరావతి సంబరాలు మొదలైయ్యాయి. స్కూటీ డ్రైవ్ చేసిన యనమల దివ్య బైక్ ర్యాలీని ప్రారంభించారు. వేలాదిద్విచక్రవాహనాలతో గణపతి నగర్ ఎం ఆర్ పేట, ఎస్ అన్నవరం రోడ్డులోకి ప్రవేశించిన బైక్ ర్యాలీ ఆంజనేయ స్వామి టెంపుల్, బాలాజీ రోడ్డు మీద గా గొల్ల అప్పారావు సెంటర్ కు చేరుకుంది. అక్కడ భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్, తెలుగు దేశం పార్టీ వ్యవస్థాపకుడు స్వర్గీయ నందమూరి తారక రామారావు విగ్రహాలకు మాజీ ఎమ్మెల్యే రాజా అశోక్ బాబు, సీనియర్ నేత యనమల రాజేష్, జిల్లా టీడీపీ ఉపాధ్యక్షుడు యినుగంటి సత్యనారాయణలతో పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ భవిష్యత్తులో చెక్కుచెదరని అమరావతి రాజధాని చేస్తూ చట్టబద్దత కల్పించడం హర్షణీయమన్నారు అమరావతి నినాదాలు తుని పట్టణంలో మార్మోగాయి. రోడ్లన్నీ జనసంద్రాన్ని తలపించింది. ఈకార్యక్రమంలో కూటమి నేతలు చింతంనీడి అబ్బాయి, మోతుకూరి వెంకటేష్, సుర్ల లోవరాజు, మల్ల గణేష్, కుసుమంచి సత్యనారాయణ, సూరంపూడి చంద్రశేఖర్, పరవాడ తాతబాబు చోడిశెట్టి గణేష్, నార్ల భువన సుందరి, పోలిశెట్టి రామలింగేశ్వర రావు, వెలుగుల గోపాలకృష్ణ, అరిగెల నర్సింహమూర్తి వంగలపూడి నాగేశ్వరరావు, వంగలపూడి నాగేంద్ర, అద్దేపల్లి బాలాజీ, బోనం చినబాబు, లంక సునీల్, కూరపాటి రఘు, తదితరులు పాల్గొన్నారు.

# జగ్గంపేటలో ఉచిత పాలిటెక్నిక్ శిక్షణ కేంద్రం ప్రారంభం






జగ్గంపేట, వజ్రభారతి, ప్రతినిధి, జగ్గంపేట నియోజకవర్గ ఇంచార్జ్, ఏప్రిల్, 03:- కాకినాడ జిల్లా జగ్గంపేట మండలం జగ్గంపేట గ్రామంలో పదో తరగతి విద్యార్థుల కోసం ఉచిత పాలిటెక్నిక్ శిక్షణ కేంద్రాన్ని ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమాన్ని ఐక్య ఉపాధ్యాయుల సమాఖ్య, జన విజ్ఞాన వేదిక, భారత విద్యార్థి సమాఖ్య సంయుక్తంగా నిర్వహిస్తున్నాయి. ఈ శిక్షణ కేంద్రం ఏప్రిల్ 3 నుండి ఏప్రిల్ 24 వరకు నిర్వహించబడుతుందని యుటిఎఫ్ కాకినాడ జిల్లా కార్యదర్శి పి.పి.వి. సత్యనారాయణ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఇటీవల పదో తరగతి పరీక్షలు పూర్తి చేసిన విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు. ప్రతి సంవత్సరం పదో తరగతి పూర్తి చేసిన విద్యార్థులకు ఉచితంగా పాలిటెక్నిక్ శిక్షణ అందించడం జరుగుతోందని పేర్కొన్నారు. ముఖ్యంగా పేద విద్యార్థులకు చదువులో తోడ్పాటు అందించడమే ఈ కార్యక్రమం లక్ష్యమని చెప్పారు. గత ఏడాది నిర్వహించిన శిక్షణ కేంద్రంలో 50 మంది విద్యార్థులు పాల్గొనగా, వారిలో 25 మంది ప్రథమ శ్రేణిలో ఉత్తీర్ణులయ్యారని తెలిపారు. ఈ సంవత్సరం శిక్షణ కోసం 100 మంది విద్యార్థులు దరఖాస్తు చేసుకున్నారని వెల్లడించారు. అలాగే యుటిఎఫ్ జిల్లా అధ్యక్షుడు సి. హెచ్. సూరిబాబు మాట్లాడుతూ, ఇలాంటి శిక్షణకు సాధారణంగా విద్యార్థులు వేల రూపాయలు ఖర్చు చేయాల్సి వస్తుందని, కానీ పేద విద్యార్థుల కోసం ఉచితంగా ఈ శిక్షణ అందించడం జరుగుతోందని తెలిపారు. జగ్గంపేట మండలం జిల్లాలో ముందంజలో నిలుస్తూ ఇలాంటి కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహిస్తోందని పేర్కొన్నారు. ఇక జన విజ్ఞాన వేదిక జిల్లా ప్రధాన కార్యదర్శి జి.ఎస్.హెచ్.పి. వర్మ మాట్లాడుతూ, ప్రపంచీకరణ నేపథ్యంలో విద్యా విధానాలు మారుతున్నాయని, అధిక రుసుముల కారణంగా అనేక మంది విద్యార్థులు శిక్షణ పొందలేకపోతున్నారని తెలిపారు. అలాంటి విద్యార్థులకు విద్య దూరం కాకూడదనే ఉద్దేశంతో ఈ ఉచిత శిక్షణ కేంద్రాన్ని నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు.










## పంచాయతిల లో ప్రత్యేకధికారుల పరిపాలన ప్రారంభం

**తాళ్లపూడి, వజ్ర భారతి ఏప్రిల్ 3:** పంచాయతి సర్పంచ్(పాలకుల) పదవి కాలం ముగియటం తో తాళ్లపూడి మండలం లోని వివిధ పంచాయతీలకు ప్రత్యేకధికారులను నియమిస్తూ జిల్లా కలెక్టర్ నుండి ఉత్తర్వులు వెలువడ్డాయి. తాళ్లపూడి మండలం లోని పదకొండు గ్రామ పంచాయతీలు ఉండగా నలుగురు అధికారులను ప్రత్యేకాదికారులుగా నియమించారు. తిరుగుడు మెట్ట, వేగేశ్వరపురం గ్రామ పంచాయతీలకు తహశీల్దార్ ఎం. లక్ష్మీ లావణ్య నుఅన్నదేవరపేట, తాళ్లపూడి, పోచవరం పంచాయతీలకు ఎంపీడీఓ ఎస్. వేణు గోపాలరెడ్డిని, గజ్జరం, తాడిపూడి, బల్లిపాడు గ్రామ పంచాయతీలకు మండల అగ్రికల్చరల్ అధికారిణి జి. రుచితను మలకపల్లి, పెద్దెవం, ప్రక్కిలంక పంచాయతీలకు డిప్యూటీ ఎంపీడీఓ కె. ఎస్. వీరన్న లను నియమిస్తూ ఉన్నతాధికారులు నుండి ఉత్తర్వులు వెలువడ్డాయి. జిల్లా పంచాయతీ అధికారిణి శాంతామణి ఆదేశాలతో శుక్రవారం నుండి వీరు ప్రత్యేకాధికారులుగా కొనసాగుతారు.

## పొట్ల సురేష్ కు కారుమూరి అభినందనలు

**తణుకు, వజ్రభారతి, ఏప్రిల్ 3:** తణుకు బార్ అసోసియేషన్ జాయింట్ సెక్రటరీగా ఎన్నికైన న్యాయవాది పొట్ల సురేష్ ని అభినందిస్తున్న మాజీ మంత్రివర్యులు డాక్టర్ కారుమూరి వెంకట నాగేశ్వరావు ఈ సందర్భంగా నాగేశ్వరావు మాట్లాడుతూ రానున్న రోజుల్లో మరిన్ని పదవులు అధిరోహించి ముందుకు సాగాలని మాట్లాడారు ఈ సందర్భంగా సురేష్ కి శుభాకాంక్షలు తెలియజేశారు.



# అమరావతి బిల్లు ఆమోదం. జీలుగుమిల్లిలో బీజేపీ ఘన సంబరాలు

## మోదీ, చంద్రబాబు, పవన్ కళ్యాణ్‌కు కృతజ్ఞతలు తెలిపిన నాయకులు

**జీలుగుమిల్లి (వజ్రభారతి) ఏలూరు జిల్లా ఇంచార్జ్ ఏప్రిల్ 03:** ఏలూరు జిల్లా జీలుగుమిల్లి మండలంలో అమరావతి రాజధాని బిల్లు పార్లమెంట్ ఉభయ సభల్లో ఆమోదం పొందిన సందర్భంగా బీజేపీ శ్రేణులు ఆనందోత్సాహాలతో ఘనంగా సంబరాలు నిర్వహించారు. చాట్రాతి ప్రసాద్ నివాసం వద్ద జరిగిన ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా పరస్పరం అభినందనలు తెలుపుకుంటూ ఈ చారిత్రాత్మక నిర్ణయాన్ని స్వాగతించారు. నాయకులు మాట్లాడుతూ ఈ బిల్లుకు పూర్తి మద్దతు ఇచ్చి ఆమోదానికి కీలక పాత్ర పోషించిన ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌కు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. వారి దూరదృష్టి నాయకత్వం వల్లే రాష్ట్రానికి స్థిరమైన రాజధాని దిశగా ముందడుగు పడిందని పేర్కొన్నారు. అమరావతి రాజధాని నిర్ణయం ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి మైలురాయిగా నిలుస్తుందని తెలిపారు. దీంతో పెట్టుబడులు, ఉపాధి అవకాశాలు పెరిగి



రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు ఊతమిస్తుందని అభిప్రాయపడ్డారు. ప్రజల దీర్ఘకాల ఆశలు నెరవేరే దిశగా ఇది కీలక నిర్ణయమని పేర్కొన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి ప్రజల సంక్షేమం కోసం పనిచేస్తున్నాయని, భవిష్యత్తులో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు అమలు చేస్తామని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా ముగ్గురు కార్యకర్తలను బీజేపీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు కరిబండ్ల నాగరాజు, బొర్రగం వెంకటలక్ష్మి, వంకా కాంచనమాల, కొండేపాటి రామకృష్ణ, గుడ్ల రాంబాబు, కొప్పాక శ్రీనివాస్, కొండపల్లి ప్రసాద్, గడ్డం మణుగు సత్యనారాయణ (దత్తుడు), కేతిరెడ్డి నెహ్రూ రెడ్డి, పులగం సుబ్బారెడ్డి, పి.వి.ఎస్ రెడ్డి, రేపాక గోపాలం, కోలా లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.




## పార్టీ కోసం పని చేసిన ప్రతి ఒక్కరికి గుర్తింపు ఉంటుంది.. మాజీ మంత్రి కారుమూరి

**తణుకు, వజ్రభారతి, ఏప్రిల్ 3:** పార్టీ కోసం పనిచేసే ప్రతి ఒక్కరికీ తగిన గుర్తింపు ఉంటుందని మాజీ మంత్రి కారుమూరి వెంకట నాగేశ్వరరావు అన్నారు. తణుకు వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో శుక్రవారం కారుమూరితో మేము కార్యక్రమంలో భాగంగా ఇరగవరం మండలానికి సంబంధించి పార్టీ గ్రామ అధ్యక్షులతో శుక్రవారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. పార్టీలో పనిచేస్తున్న వారందరికీ ఇప్పటికే పార్టీ కేంద్ర కార్యాలయం నుంచి నేరుగా గుర్తింపు కార్డులు వస్తున్నాయని స్పష్టం చేశారు. గ్రామ అధ్యక్షులంతా ఆయా గ్రామాల్లో పార్టీ బలోపేతానికి కృషిచేయడంతోపాటు పార్టీపట్ల అంకితభావంతో పనిచేసేవారికి ప్రాధాన్యత పెంచాలని, పార్టీపట్ల ఆసక్తి కనబరిచే వారిని చేరదీసుకోవాలని సూచించారు. చంద్రబాబు సర్కారు ఎటువంటి మంచి చేయడంలేదనే ఉద్దేశ్యంతో ప్రజలు తీవ్ర వ్యతిరేకతతో ఉన్నారని, ఇదే సమయంలో గత జగన్ ప్రభుత్వ హయాంలో అందిన సంక్షేమాన్ని గుర్తుచేసుకుంటున్నారని అన్నారు. పార్టీ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు ఎటువంటి రుసుము స్వీకరించకుండానే సభ్యత్వ నమోదు ప్రక్రియ జరుగుతుందని స్పష్టం చేశారు. ఇందులో భాగంగా ప్రతి గ్రామంలోను పార్టీ సభ్యత నమోదును పూర్తిస్థాయిలో విజయవంతం చేసే విధంగా కృషిచేయాలని అన్నారు. ప్రభుత్వం నుంచి ఎటువంటి సంక్షేమం అందక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, వ్యాపారులు వ్యాపారాలు జరగక దిగాలుపడ్డారని ముఖ్యంగా పేద, మధ్యతరగతి వర్గాల ప్రజలంతా అల్లాడుతున్నారని అన్నారు. ఈ సందర్భంగా వైఎస్సార్‌సీపీ పంచాయితీరాజ్ వింగ్ రాష్ట్ర కార్యదర్శి వద్లూరి సీతారాం పార్టీ అధ్యక్షులకు బూత్ లెవెల్ ఏజెంట్స్ విధివిధానాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఇరగవరం మండల అధ్యక్షుడు కొప్పిశెట్టి దుర్గాప్రసాద్, పార్టీ లీగల్‌సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి వెలగల సాయిబాబారెడ్డి, పార్టీ రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ సభ్యులు పెన్మెత్స సుబ్బరాజు, ఇరగవరం మండలంలోని వివిధ గ్రామాల అధ్యక్షులు దొమ్మేటి శ్రీనివాసు, గుడిమెట్ల వీర్రెడ్డి, పాల పాలేశ్వరరావు, చింత బాపిరెడ్డి, గరికిపాటి సతీష్, గోగి బాపిరాజు, పట్టాభి రెడ్డి, కొక్కిరి రాజారావు, జాన్ తదితరులు పాల్గొన్నారు.

## యేసుక్రీస్తు బోధనలు అనుసరణీయం

### ఘనంగా గుడ్ ఫ్రైడే వేడుకలు




**పెనుమంట్ర, వజ్రభారతి, ఏప్రిల్ 3:** తన ప్రజల రక్షణ కోసం ప్రాణ త్యాగం చేసిన మహానీయుడు యేసుక్రీస్తు అని రెవరెండ్ సత్తి ప్రభాకర్ రెడ్డి అన్నారు. గుడ్ ఫ్రైడే సందర్భంగా శుక్రవారం పెనుమంట్ర మండలంలోని పలు ప్రార్ధన మందిరాలలో యేసుక్రీస్తు సిలువ త్యాగాన్ని జ్ఞాపకం చేసుకుంటూ ప్రేమ, దయ, క్షమాపణ కలిగిన యేసు బోధనలు అనుసరణీయమని బోధిస్తూ ప్రార్ధనలు నిర్వహించారు. ఆయా గ్రామాల పురవీధులలో క్రైస్తవులు ప్రదర్శనలు నిర్వహించి, ఉపవాస ప్రార్ధనలు చేశారు.బ్రదర్ శామ్యూల్ ఫెడ్రిక్, మార్టేరు బేతనియ ప్రార్ధన మందిరం, ఫాదర్ కృస్టాఫర్ లూథరన్ చర్చిలు పెద్ద పేట,తోక పేట, యేసుక్రీస్తు ప్రార్థన మందిరం, నెగ్గిపూడి, సహో. గుత్తుల సాల్మన్ దొర వనంపల్లి,కర్మెల్ ఆధ్యాత్మిక కేంద్రం, రెవరెండ్ ప్రేమ్, ఆలమూరు జీడియం, పెనుమంట్ర లూథరన్ చర్చ్, డాక్టర్ మోజేష్ మన్న చర్చ్, రెవరెండ్ శిలం జ్యోతిబాబు పాలమూరు మన్నా చర్చ్,నక్క క్రీస్తుదాసు జుత్తిగ, జోసెఫ్ నత్తరామేశ్వరం, మిఖాయల్ బ్రాహ్మణ చెరువు, నామాల ఆశీర్వాదం బ్రాహ్మణ చెరువు, బైబిల్ మిషన్, విశ్వాసరావు పంపన వారి పాలెం,స్టీఫెన్, యాళ్ల దేవిడ్ పిఎఫ్సి ప్రార్ధన మందిరాలలో నిర్వహించిన ఉపవాస ప్రార్ధనలలో అధిక సంఖ్యలో క్రైస్తవులు పాల్గొన్నారు.

# కోటనందూరు సి బి యం చర్చిలో ఘనంగా శుభ శుక్రవారం ఆరాధన....





**కోటనందూరు, ఏప్రియల్ 03, వజ్రభారతి(అల్లు అప్పలకొండ):** కాకినాడ జిల్లా, కోటనందూరు సిబియం చర్చిలో సంఘ ప్రెసిడెంట్ అడ్డాల నాని బాబు ఆధ్వర్యంలో శుభశుక్రవారం ఆరాధన ఘనంగా జరిగింది. ముందుగా విశ్వాసులు అందరూ మందిరం లోనికి చేరి సిలువ ధ్యాన గీతాలు ఆలపించి దేవుడిని ఘనపరిచారు. అనంతరం క్రీస్తు సిలువలో పలికిన ఏడు మాటలు కంటే ముందుగా క్రీస్తు అనుభవించిన శ్రమలు, ఘోరమైన అవమానముల ఘట్టము ను అడ్డాల నానిబాబు వివరించారు.అన్ని గ్రంథాలలో వ్రాయబడినట్లు "సర్వ పాప పరిహారార్థం రక్త ప్రోక్షణమవశ్యకం,తద్రిక్తం పరమాత్మే నా పుణ్యదానబలియాగం" అనే శ్లోకానికి నెరవేర్పుగా సర్వ మానవాళి యొక్క పాపాలను, నివారించడానికి స్వయంగా దేవాది దేవుడే పరమును విడిచి తనను తాను తగ్గించుకుని రిక్తునిగా చేసుకుని సర్వ మానవాళి పాపములను, చాపములను, తన మీద మీద వేసుకుని సిలువలో మన కొరకు తన ప్రాణమము అర్పించి తన యొక్క పవిత్రమైన రక్తము ను కార్చి ప్రజలను విమోచించాడు. ఎవరైతే క్రీస్తును అంగీకరించి క్రీస్తు రక్తముతో శుద్ధికరింపబడతారో వారు రక్షింపబడతారని తెలియజేశారు. అనంతరము క్రీస్తు సిలువలో పలికిన ఏడు మాటలు తెలియజేశారు.

1వ మాట తండ్రి వీరేమి చేయుచున్నారో వీరెరుగరు గనుక వీరిని క్షమించుడి అనే మాటను నత్తల జాన్ వివరించారు.

2వ మాట నేడు నీవు నాతో కూడా పరదైసు లో ఉంటావు అనే మాటలు ఎన్ సురేష్ కుమార్ మాస్టారు వివరించారు.

3వ మాట అమ్మా ఇదిగో నీ కుమారుడు అనే మాటను కొరుప్రోలు కన్నబాబు వివరించారు.

4వ మాట నా దేవా నా దేవా నీ వేల నా చేయి విడిచితివి అనే మాటను బోడపాటి రూపస్ రాజు వివరించారు.

5వ మాట నేను దప్పిక గొనుచున్నాను అనే మాట నందిక చిన సత్యనారాయణ వివరించారు.

6వ మాట సమాప్తమైనది అనే మాటను సునీల్ కుమార్ మాస్టారు వివరించారు.

7వ మాట తండ్రి నీ చేతికి నా ఆత్మను అప్పగించుకొనుచున్నాను అనే మాటను సంఘ కాపరి రెవరెండ్ డాక్టర్ ఎం మరిడియ్య వివరించి చివరి ఘట్టమును అనగా ఏసుక్రీస్తు శిలువపై మరణించినప్పుడు భూకంపం ఏర్పడిందని, చీకటి అలుముకుందని, సమాధులు తెరవబడ్డాయని, దేవాలయం తెర చిరిగిందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సి బి సి ఎన్ సి గోదావరి అసోసియేషన్ సలహా సంఘం సభ్యుడు నందిక జాన్ విక్టర్, సంఘ సెక్రటరీ తొమ్మంద్రు సత్తిబాబు, వైస్ ప్రెసిడెంట్ గంటేడ యేసురత్నం, జాయింట్ సెక్రెటరీ గరిసింగు చిన్నబాబు, జాయింట్ ట్రెజరర్ పూతే నాని బాబు తదితరులు పాల్గొన్నారు.

**అక్టోబర్ 22, 2015 విజయదశమి పర్వదినం ఆంధ్రప్రదేశ్ చరిత్రలో ఒక సువర్ణ అధ్యాయం. ఆ రోజు మన గౌరవ ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ అమరావతి రాజధానికి శంకుస్థాపన చేసి, దాన్ని భారతదేశంలో అగ్రగామి రాజధానిగా తీర్చిదిద్దుతామని ఇచ్చిన హామీ ప్రతి ఆంధ్రుడి మనసులో ఆశల దీపాన్ని వెలిగించింది. ఆ హామీకి నేటి పార్లమెంట్‌లో అమరావతి రాష్ట్ర పునర్వ్యవస్థీకరణ (సవరణ) బిల్లు ఆమోదం లభించడం ద్వారా చారిత్రక పరిపూర్ణత వచ్చింది.**



# ఆంధ్రప్రదేశ్ చరిత్రలో ఒక సువర్ణ అధ్యాయం

ఈ పరిణామం కేవలం ఒక చట్టపరమైన ప్రక్రియ మాత్రమే కాదు ఇది ఆంధ్రప్రదేశ్ భవిష్యత్తుకు ఒక బలమైన పునాది. ఈ బిల్లు ద్వారా అమరావతిని రాష్ట్రానికి ఏకైక రాజధానిగా అధికారికంగా గుర్తింపు ఇచ్చి, గతంలో ఉన్న అనిశ్చితి పూర్తిగా తొలగించబడింది. ఇకపై రాజధాని అంశంపై ఎలాంటి సందేహాలకు, రాజకీయ మార్పులకు అవకాశం లేకుండా స్పష్టత ఏర్పడింది. ఇటీవలి కాలంలో కేంద్ర ప్రభుత్వం అమరావతి అభివృద్ధికి కీలకమైన మద్దతు అందించింది. సుమారు రూ. 18,000 కోట్లకు పైగా కేంద్ర సహాయం ఇప్పటికే అందించబడింది, అలాగే మొత్తం రూ. 50,000 కోట్లకు పైగా అభివృద్ధి పనులు ప్రగతిలో ఉన్నాయి. అంతేకాకుండా, పార్లమెంట్‌లో బిల్లు ఆమోదం ద్వారా పెట్టుబడులకు మార్గం సుగమం అవుతూ, రూ. 56,000 కోట్ల వరకు పెట్టుబడులు రాబట్టే అవకాశాలు ఉన్నాయని పేర్కొనబడింది. అలాగే ప్రధాన మంత్రి గారు రూ. 58,000 కోట్ల విలువైన పలు మౌలిక వసతుల ప్రాజెక్టులకు శ్రీకారం చుట్టడం ద్వారా అమరావతి నిర్మాణానికి కొత్త ఊపు వచ్చింది. అమరావతి అనేది కేవలం ఒక నగరం కాదు; అది ఆంధ్రుల చరిత్ర, సంస్కృతి, గౌరవానికి ప్రతీక. మన చరిత్ర చెబుతున్నది ఏమిటంటే, ఆంధ్రుల ఉనికి అమరావతి నుంచే ప్రారంభమైందని. అదే అమరావతి ఇప్పుడు మళ్లీ మన భవిష్యత్తు నిర్మాణానికి కేంద్రబిందువుగా మారుతోంది. ఇది గత గౌరవాన్ని గుర్తు చేసుకుంటూ, భవిష్యత్తు విజయాలను నిర్మించే ప్రస్థానం.





ఇప్పటి నిర్ణయం ద్వారా పెట్టుబడిదారులకు నమ్మకం పెరుగుతుంది, యువతకు అవకాశాలు విస్తరిస్తాయి, రాష్ట్రానికి సమగ్ర అభివృద్ధి దిశలో స్పష్టమైన దారితీస్తుంది. ఒక స్థిరమైన రాజధాని ఉండటం వలన పరిపాలనా సామర్థ్యం పెరుగుతుంది, అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు పొందే అవకాశాలు విస్తరిస్తాయి. ఈ సందర్భంలో, కేంద్రం మరియు రాష్ట్ర ప్రభుత్వాల సమన్వయం ద్వారా అమరావతి నిర్మాణాన్ని వేగవంతం చేయడం అత్యంత కీలకం. ఆధునిక మౌలిక సదుపాయాలు, స్మార్ట్ సిటీ ప్రమాణాలు, పారదర్శక పరిపాలన ఇవన్నీ అమరావతిని ఒక ఆదర్శ రాజధానిగా తీర్చిదిద్దే మార్గాలు. ప్రజల భాగస్వామ్యం, పెట్టుబడిదారుల విశ్వాసం, మరియు పరిపాలనా దృఢ సంకల్పం కలిసి పనిచేస్తే, అమరావతి త్వరలోనే దేశానికి గర్వకారణంగా నిలుస్తుంది. ఇది కేవలం ఒక రాజకీయ నిర్ణయం కాదు --- ఇది ప్రతి ఆంధ్రుడి ఆత్మగౌరవానికి ప్రతీక. మనం అందరం కలిసికట్టుగా పనిచేస్తే, అమరావతిని దేశంలోనే కాదు, ప్రపంచ స్థాయిలో కూడా ఒక ఆదర్శ రాజధానిగా నిలబెట్టగలం. భవిష్యత్తు తరాలకు గర్వకారణంగా నిలిచేలా మనం చరిత్రను మళ్లీ రాయడానికి ఇదే సరైన సమయం.

-- పోతిరెడ్డి కృష్ణకాంత్
రాష్ట్ర మీడియా ప్రతినిధి
బీజేపీ ఆంధ్ర ప్రదేశ్

## చౌదరిగూడెం గ్రామంలో బొడ్రాయి ప్రతిష్ట మహోత్సవంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన: కాట సుధా



**గడ్డపోతారం మున్సిపల్ వజ్ర భారతి న్యూస్ ఏప్రిల్ 03 రాష్ట్ర బ్యూరో(డా.ఏర్పుల శ్రీనివాస్):** సంగారెడ్డి జిల్లా గడ్డపోతారం మున్సిపాలిటీ పరిధిలోని చౌదరిగూడెం గ్రామంలో బొడ్రాయి, గ్రామ దేవతల ప్రతిష్ట మహోత్సవం భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించబడింది. ఈ మహోత్సవానికి గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున హాజరై భక్తి పరవశంతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా సంగారెడ్డి జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు ముఖ్య అతిథిగా హాజరై దేవతలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆమె గ్రామ ప్రజలతో కలిసి కార్యక్రమంలో పాల్గొని, గ్రామ అభివృద్ధి ఐక్యతకు ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు దోహదపడతాయని తెలిపారు.మహోత్సవంలో వేదపండితులు మంత్రోచ్ఛారణల మధ్య ప్రతిష్ట కార్యక్రమాన్ని నిర్వహించగా, గ్రామమంతా ఆధ్యాత్మిక వాతావరణంతో నిండిపోయింది. అతిథులు జిన్నారం మండల మాజీ ఎంపీపీ దమ్మ గోని రవీందర్ గౌడ్, జిన్నారం మండల మాజీ వైస్ ఎంపీపీ మద్ది వీరారెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు, ఈ కార్యక్రమ నిర్వాహకులు డా, నల్లగండ్ల అశోక్ కుమార్ పటేల్, ఫర్టిలైజర్ కృష్ణ, ఫర్టిలైజర్ శ్రీనివాస్ గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.



## చౌదరిగూడెంలో ఘనంగా బొడ్రాయి ప్రతిష్టా మహోత్సవం

కార్యక్రమానికి హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించిన చిమ్ముల గోవర్ధన్ రెడ్డి..జి. వెంకటేశం గౌడ్



**గడ్డపోతారం మున్సిపల్ వజ్ర భారతి న్యూస్ ఏప్రిల్ 03 రాష్ట్ర బ్యూరో(డా.ఏర్పుల శ్రీనివాస్):** సంగారెడ్డి జిల్లా గడ్డపోతారం మున్సిపల్ పరిధిలోని చౌదరిగూడెంలో గ్రామస్తులు బొడ్రాయి ప్రతిష్టా మహోత్సవాన్ని అత్యంత భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చిమ్ముల గోవర్ధన్ రెడ్డి, జిన్నారం జి.వెంకటేష్ గౌడ్ ముఖ్య అతిథులుగా హాజరై ప్రత్యేక పూజా కార్యక్రమాలలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామ దేవతల ఆశీర్వాదాలతో గ్రామ ప్రజలు ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో సుఖశాంతులతో, పాడి పంటలతో సుభిక్షంగా జీవించాలని ఆకాంక్షించారు. గ్రామ దేవాలయ అభివృద్ధి కోసం తమ వంతు సహకారంగా రూ. 50,000/- విరాళాన్ని అందజేశారు. కార్యక్రమంలో కౌన్సిలర్ కృష్ణ, డా. నల్లగండ్ల అశోక్ కుమార్ పటేల్, ఇంద్రసేనారెడ్డి, పెంటేష్, సత్యనారాయణ, నాయకులు నాయి కోటి రాజేష్, రవీందర్, ఆది రామకృష్ణ, శ్రీనివాస్, సదానంద రెడ్డి, గ్రామస్తులు పాల్గొన్నారు.

## శివనగర్ లో గ్రామ కంఠం భూముల కబ్జా
### ప్రభుత్వ ఆస్తికి భారీ నష్టం



**పటాన్చెరు నియోజకవర్గం వజ్ర భారతి న్యూస్ ఏప్రిల్ 03 రిపోర్టర్:(జింక గణేష్):** పటాన్ చెరువు నియోజకవర్గంలోని జిన్నారం మున్సిపాలిటీ పరిధిలోని శివానగర్ 12వ వార్డులో గ్రామ కంఠం భూములపై అక్రమ కబ్జాలు జరుగుతున్న ఘటన తీవ్ర ఆందోళనకు గురిచేస్తోంది. సుమారు 1500 చదరపు గజాల ప్రభుత్వ భూమిని అక్రమార్కులు ఆక్రమించుకొని, రూ. 75 లక్షల నుండి కోటి రూపాయల వరకు ప్రభుత్వ ఆస్తికి నష్టం కలిగిస్తున్నారని గ్రామస్థులు ఆరోపిస్తున్నారు. ఈ అక్రమాలకు సంబంధించి ఎటువంటి యాజమాన్య హక్కులు లేదా చట్టబద్ధ పత్రాలు లేకపోయినా, సంబంధిత అధికారులు నిర్మాణాలకు అనుమతులు ఇవ్వడం పట్ల గ్రామ పెద్దలు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ప్రహరీ గోడలు, ఇళ్ల నిర్మాణాలు కొనసాగుతున్నప్పటికీ అధికారులు చర్యలు తీసుకోకపోవడం అనుమానాలకు తావిస్తోంది. చట్టాలపై అవగాహన లోపం, అధికార యంత్రాంగం నిర్లక్ష్యం కారణంగా గ్రామస్థులు అయోమయంలో పడిపోయి, దిక్కుతోచని పరిస్థితుల్లో ఉన్నారు. వెంటనే అక్రమ నిర్మాణాలను ఆపివేసి, గ్రామ కంఠం భూములను రక్షించాలని వారు డిమాండ్ చేస్తున్నారు. ఈ విషయంపై శివానగర్ గ్రామస్థులు, 12వ వార్డు కౌన్సిలర్ ప్రవీణ్ రాథోడ్ కాంగ్రెస్ సీనియర్ నాయకుడు వీర్నాల సత్యనారాయణ ఆధ్వర్యంలో జిన్నారం మున్సిపాలిటీ కమిషనర్‌కు ఫిర్యాదు చేశారు. ఈ కార్యక్రమంలో మహేష్ గౌడ్, నీరుడి నర్సింలు, మాజీ వార్డు సభ్యులు అర్జున్ వెంకటేష్, తలారి రాజు, కుమ్మరి మల్లేశ్, కంజర్ల రమేష్, రాము తదితరులు పాల్గొన్నారు. ప్రభుత్వ భూముల పరిరక్షణపై అధికారులు తక్షణ చర్యలు తీసుకుంటారా లేదా అనేది ప్రస్తుతం స్థానికంగా చర్చనీయాంశంగా మారింది.

## ముధోల్ మండల కేంద్రంలో గాంజా గస్తీ

### యువత మత్తు పదార్థలకు దూరంగా ఉండాలి

### ప్రజలను కోరిన ముధోల్ పోలీస్

**ముధోల్ వజ్రభారతి న్యూస్ ఏప్రిల్ 03 జిల్లా స్టాఫ్ రిపోర్టర్:** నిర్మల్ జిల్లా ముధోల్ మండల కేంద్రంలో గాంజా గస్తీ ప్రోగ్రాం ఆర్గనైజ్ చేయడం జరిగింది ఇందులో భాగంగా అన్ని పాన్ షాప్ లను అలాగే అనుమానస్పద దుకాణాలను గాంజా విక్రాయాల గురించి చెక్ చేయడం జరిగింది . అదేవిధంగా పబ్లిక్ కి గాంజా తీసుకోవడం వల్ల జరిగే పరిణామాలు వారి యొక్క సహాయ సహకారాలు పోలీస్ కి అవసరమని వారు గాంజా విషయమై సమాచారం అందిస్తే వారి పేరు గోప్యంగా ఉంచి చట్టపరమైన చర్యలు తీసుకోబడతాయని తెలియపరచడం జరిగింది.



# భద్రాచలం-కొవ్వూరు రైల్వే లైన్!

### 60 ఏళ్ల కల నెరవేరేది ఎప్పుడు?..రైల్వే లైన్ త్వరగా పూర్తి చేయాలి... తెలంగాణ ఏపీ ప్రజలు

### రైల్వే లైన్ పై గళం విప్పిన ఎంపీ రేణుక చౌదరి

### సత్తుపల్లి భద్రాచలం -- కొవ్వూరు రైల్వే లైన్: ఆలస్యం, వ్యయం పెరుగుదల మరియు అభివృద్ధిపై ప్రభావం







**సత్తుపల్లి (ఖమ్మం) వజ్రభారతి (శ్రీనివాస్ బట్రా ఇండిపెండెంట్ జర్నలిస్ట్):** తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల మధ్య కీలకమైన రైల్వే కనెక్టివిటీని అందించే భద్రాచలం--కొవ్వూరు రైల్వే లైన్ ప్రాజెక్టు గత కొన్ని దశాబ్దాలుగా చర్చనీయాంశంగా కొనసాగుతోంది. ముఖ్యంగా ఈ ప్రాజెక్టు ప్రాంతీయ అభివృద్ధి, పారిశ్రామిక వృద్ధి, రవాణా సౌలభ్యం దృష్ట్యా అత్యంత ప్రాముఖ్యత కలిగినదిగా భావించబడుతోంది. అయినప్పటికీ, దీని అమలులో జరిగిన ఆలస్యం, వ్యయాల పెరుగుదల ప్రజల్లో అసంతృప్తిని కలిగిస్తోంది. సుమారు 60 ఏళ్ల నుంచి ప్రస్తావంలో ఉన్న ఈ రైల్వే లైను తరతరాల నుంచి ఎదురుచూస్తున్న ఇంతవరకు ఈ ప్రాజెక్టు పట్టాల మీదకి ఎక్కలేదని ప్రజలు అసహనం వ్యక్తం చేస్తూ ఎప్పుడు ఈ ప్రాజెక్టు మొదలు పెడతారని ఎదురుచూస్తున్నారు.

**ప్రాజెక్టు ప్రారంభం మరియు మొదటి అంచనా వ్యయం**

భద్రాచలం--కొవ్వూరు రైల్వే లైన్ ప్రాజెక్టు మొదటగా 2000 దశకంలో ప్రతిపాదించబడింది. ఈ లైన్ గోదావరి నదిపై ఒక ముఖ్యమైన రైల్వే బ్రిడ్జిని కలిగి ఉండటం వల్ల వ్యూహాత్మకంగా కూడా ఎంతో కీలకం. ప్రారంభ దశలో ఈ ప్రాజెక్టు వ్యయం సుమారు ?1,200 కోట్లుగా అంచనా వేయబడింది. ఈ అంచనా అప్పటి భూసేకరణ, నిర్మాణ సామగ్రి ధరలు, సాంకేతిక అవసరాల ఆధారంగా నిర్ణయించబడింది. ప్రాజెక్టుకు సంబంధించి డీపీఆర్ (డీటైల్ ప్రాజెక్ట్ రిపోర్ట్) కూడా సిద్ధమై, అనుమతులు పొందినప్పటికీ, ప్రాక్టికల్ అమలులోకి వెళ్లే దశలో ఇది నిలిచిపోయింది. ముఖ్యంగా నిధుల కొరత, కేంద్ర-రాష్ట్ర సమన్వయం లోపం వంటి కారణాలు ప్రాజెక్టును ఆలస్యం చేశాయి.

**ప్రస్తుత వ్యయం మరియు పెరిగిన బడ్జెట్**

ఇప్పటి పరిస్థితుల్లో, అదే ప్రాజెక్టు ఖర్చు భారీగా పెరిగింది. నిర్మాణ సామగ్రి ధరల పెరుగుదల, భూసేకరణ ఖర్చుల అధికత, సాంకేతిక ప్రమాణాల మార్పులు, మరియు ఆలస్యాల వల్ల ఈ ప్రాజెక్టు మొత్తం వ్యయం ?5,000 కోట్లకు పైగా పెరిగినట్లు అంచనా. కొన్ని అంచనాల ప్రకారం ఇది ?6,000 కోట్లను కూడా దాటే అవకాశం ఉంది. ఈ వ్యయ పెరుగుదల ప్రభుత్వంపై అదనపు భారం మోపడంతో పాటు, ప్రాజెక్టు అమలును మరింత ఆలస్యం చేసే పరిస్థితిని సృష్టించింది.

**ప్రాంతీయ అభివృద్ధిపై ప్రభావం**



**రాజ్యసభలో గళం విప్పిన ఎంపీ రేణుక చౌదరి**

తెలంగాణలో పెండింగ్‌లో ఉన్న కీలక రైల్వే ప్రాజెక్టులపై రాజ్యసభలో మరోసారి చర్చ చెలరేగింది. జీరో అవర్ సందర్భంగా కాంగ్రెస్ సీనియర్ నాయకురాలు, రాజ్యసభ సభ్యురాలు భద్రాచలం--కొవ్వూరు రైల్వే లైన్ సహా అనేక ప్రాజెక్టుల ఆలస్యంపై కేంద్ర ప్రభుత్వాన్ని తీవ్రంగా విమర్శించారు. ఆమె మాట్లాడుతూ, తెలంగాణలో రైల్వే ప్రాజెక్టులు కేవలం ఆలస్యమవుతున్నవి కాదని, ఉద్దేశపూర్వకంగా నిర్లక్ష్యం చేయబడుతున్నాయని ఆరోపించారు. అనుమతులు, డీపీఆర్‌లు సిద్ధంగా ఉన్నప్పటికీ, ప్రాజెక్టులు ముందుకు కదలకపోవడం పట్ల ఆగ్రహం వ్యక్తం చేశారు.

ఈ రైల్వే లైన్ పూర్తయితే భద్రాచలం, కొత్తగూడెం, కొవ్వూరు, రాజమండ్రి ప్రాంతాలకు గొప్ప ప్రయోజనం చేకూరుతుంది. ముఖ్యంగా ఈ ప్రాంతాల్లోని ఖనిజ సంపద, అటవీ ఉత్పత్తులు, వ్యవసాయ దిగుబడులను దేశంలోని ఇతర ప్రాంతాలకు సులభంగా రవాణా చేయవచ్చు.

కోయిలా గనులు, విద్యుత్ ఉత్పత్తి కేంద్రాలు, పేపర్ మరియు అటవీ పరిశ్రమలు ఈ లైన్ ద్వారా భారీగా లాభపడతాయి. రవాణా ఖర్చులు తగ్గడంతో పరిశ్రమల లాభదాయకత పెరుగుతుంది. దీనివల్ల కొత్త పరిశ్రమలు కూడా స్థాపించబడే అవకాశం ఉంటుంది.

వ్యాపార లావాదేవీల పెరుగుదల

రైల్వే కనెక్టివిటీ మెరుగుపడితే, వ్యాపార రంగంలో వేగం పెరుగుతుంది. ప్రస్తుతం రోడ్డు మార్గాలపై ఆధారపడుతున్న వ్యాపారాలు, రైల్వే ద్వారా తక్కువ ఖర్చుతో భారీ సరుకులను తరలించగలుగుతాయి. ముఖ్యంగా వ్యవసాయ ఉత్పత్తులు, సిమెంట్, ఇనుము, కోయిలా వంటి భారీ సరుకుల రవాణా సులభమవుతుంది.

దీనివల్ల స్థానిక మార్కెట్లు జాతీయ స్థాయికి చేరుకునే అవకాశం ఉంది. రైతులు, చిన్న వ్యాపారులు తమ ఉత్పత్తులను విస్తృత మార్కెట్‌లో విక్రయించగలుగుతారు.

ఉద్యోగావకాశాలు మరియు సామాజిక అభివృద్ధి ఈ ప్రాజెక్టు అమలు దశలోనే కాకుండా, పూర్తయ్యాక కూడా వేలాది మందికి ఉద్యోగ అవకాశాలు కలుగుతాయి. నిర్మాణ పనులు, నిర్వహణ, రవాణా సేవలు వంటి రంగాల్లో స్థానిక యువతకు ఉపాధి లభిస్తుంది. అదనంగా, రైల్వే కనెక్టివిటీ వల్ల విద్య, వైద్యం, పర్యాటక రంగాల్లో కూడా అభివృద్ధి జరుగుతుంది. భద్రాచలం వంటి ఆధ్యాత్మిక కేంద్రాలకు చేరుకోవడం సులభమవుతుంది. భద్రాచలం--కొవ్వూరు రైల్వే లైన్ కేవలం ఒక రవాణా ప్రాజెక్టు మాత్రమే కాదు, ఇది ప్రాంతీయ అభివృద్ధికి కీలకమైన ఆర్థిక మార్గం. ప్రారంభంలో తక్కువ వ్యయంతో పూర్తయ్యే అవకాశం ఉన్న ఈ ప్రాజెక్టు, నిర్లక్ష్యం కారణంగా ఇప్పుడు భారీ వ్యయంతో కూడుకున్నది అయింది. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం మరియు సంబంధిత సంస్థలు ఈ ప్రాజెక్టును ప్రాధాన్యంగా తీసుకుని, త్వరితగతిన పూర్తి చేయాల్సిన అవసరం ఉంది. ఇది తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల ఆర్థిక అభివృద్ధికి ఒక మైలురాయిగా నిలుస్తుంది.

**భద్రాచలం--కొవ్వూరు లైన్‌పై ప్రత్యేక దృష్టి**

భద్రాచలం--కొవ్వూరు రైల్వే లైన్ గురించి ప్రత్యేకంగా ప్రస్తావించిన ఆమె, ఈ ప్రాజెక్టు దశాబ్దాలుగా పెండింగ్‌లో ఉండడం దురదృష్టకరమని పేర్కొన్నారు. మొదటగా సుమారు ?1,200 కోట్లతో ప్రతిపాదించబడిన ఈ ప్రాజెక్టు, ప్రస్తుతం 5,000--?6,000 కోట్లకు పెరిగిందని తెలిపారు. గోదావరి నదిపై కీలక బ్రిడ్జితో కూడిన ఈ లైన్ పూర్తయితే తెలంగాణ--ఆంధ్రప్రదేశ్ మధ్య రవాణా, వ్యాపారం, పరిశ్రమలకు గొప్ప ఊతమిస్తుందని ఆమె అన్నారు.



## శివనగర్ లో హిందూ ధర్మ పరిరక్షణ సమితి నూతన కమిటీల ఏర్పాటు

**పటాన్చెరు నియోజకవర్గం వజ్రభారతి న్యూస్ ఏప్రిల్ 03 రిపోర్టర్:(జింక గణేష్):** శివానగర్‌లో హిందూ ధర్మ పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో నూతన గ్రామ కమిటీలను ఘనంగా ఏర్పాటు చేశారు. గ్రామ అభివృద్ధితో పాటు ధార్మిక, సాంస్కృతిక కార్యక్రమాలను సమర్థంగా నిర్వహించడం సమాజంలో ఐక్యతను బలోపేతం చేయడం లక్ష్యంగా ఈ కమిటీలను ఏర్పాటు చేసినట్లు నిర్వాహకులు వెల్లడించారు. ఈ సందర్భంగా నూతన కమిటీ సభ్యులను ప్రకటించారు. అధ్యక్షుడిగా గుడిగే శివ, ఉపాధ్యక్షుడిగా వీరనాల మధు, ప్రధాన కార్యదర్శిగా మల్లెల మహేష్, సలహాదారుడిగా అర్జున్ రాజు నియమితులయ్యారు. అలాగే సభ్యులుగా కిట్టు, కిరణ్, నవీన్, లోకేష్, వంశీ, వినయ్, సాయి, మల్లేష్, దీపక్, చింటూ, అనిల్, హనుమంతు, దినేష్, జగన్ తదితరులు ఎన్నికయ్యారు. నూతనంగా బాధ్యతలు చేపట్టిన కమిటీ సభ్యులు గ్రామంలో ధార్మిక సాంస్కృతిక కార్యక్రమాలను విస్తృతంగా నిర్వహిస్తూ, హిందూ సంప్రదాయాల పరిరక్షణకు కృషి చేస్తామని తెలిపారు. అలాగే గ్రామ ప్రజల మధ్య ఐక్యత, సహకారం పెంపొందించేందుకు ప్రత్యేక కార్యక్రమాలు చేపడతామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమం గ్రామంలో ఉత్సాహభరిత వాతావరణంలో నిర్వహించబడగా, స్థానికులు పెద్ద ఎత్తున పాల్గొని కమిటీ సభ్యులకు అభినందనలు తెలిపారు. గ్రామ అభివృద్ధి దిశగా ఈ కమిటీలు కీలక పాత్ర పోషిస్తాయని గ్రామస్తులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

## మిషన్ భగీరథ నీటి సరఫరాను పునరుద్ధరించాలి

### ఎండకాల తాపంతో ఆందోళనలో గ్రామస్థులు

**తానూర్ వజ్రభారతి రిపోర్టర్ ఏప్రిల్ 03 జిల్లా స్టాఫ్ రిపోర్టర్:** నిర్మల్ జిల్లా తానూర్ మండలంలోని ఝరి (బి) గ్రామంలో మిషన్ భగీరథ నీటి సరఫరా నిలిచిపోయిందని, వెంటనే పునరుద్ధరించాలని గ్రామస్తులు కోరుతున్నారు. ముఖ్యంగా ఎస్సీ మాదిగ సాటే కాలనీలో నివసిస్తున్న ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నట్లు తెలిపారు. గ్రామస్తులు పలుమార్లు మిషన్ భగీరథ అధికారులకు విన్నవించినప్పటికీ సమస్యకు పరిష్కారం లభించలేదని వాపోయారు. తానూర్ ఎంపీడీఓ, నిర్మల్ జిల్లా డీఎల్పీఓలు వెంటనే స్పందించి నీటి సమస్యను పరిష్కరించాలని కోరుతున్నారు. అదేవిధంగా మిషన్ భగీరథ పనుల సందర్భంగా సీసీ రోడ్, బ్రిడ్జ్ తవ్వి పైప్‌లైన్ వేసి అలాగే వదిలేయడంతో ప్రమాదకర పరిస్థితులు నెలకొన్నాయని, రాత్రి సమయంలో గుంతలు కనిపించక పలువురు అందులో పడిపోతున్నారని గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు తక్షణమే స్పందించి నీటి సరఫరాను పునరుద్ధరించడంతో పాటు తవ్విన రహదారుల నిర్మాణం చేపట్టాలని తెలియజేసారు.



# విలీన గ్రామాల సర్వతోముఖాభివృద్ధికి కృషి





## నూతన డివిజన్ల ఏర్పాటు తథ్యం

**మౌలిక వసతుల కల్పనకు ప్రథమ ప్రాధాన్యత**

**సుల్తాన్పూర్ లో కోటి రూపాయలతో ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల భవన నిర్మాణం**

**వడకపల్లిలో 9.80 కోట్ల రూపాయలతో రాక్ పార్క్**

**ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి**

అమీన్పూర్ వజ్రభారతి న్యూస్ ఏప్రిల్ 03 రాష్ట్ర బ్యూరో (డా.ఏర్పుల శ్రీనివాస్): అమీన్పూర్ డివిజన్ పరిధిలోని వడకపల్లి, కిష్టారెడ్డిపేట,ఐలాపూర్, సుల్తాన్పూర్,దయార, పటేల్ గూడ,ఐలాపూర్ తండా, జానకంపేట గ్రామాల సర్వతోముఖాభివృద్ధికి ప్రథమ ప్రాధాన్యత ఇస్తున్నామని పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. శుక్రవారం ఉదయం అమీన్పూర్ డిప్యూటీ కమిషనర్ ప్రదీప్ కుమార్, ఇంజనీరింగ్ ఈఈ సురేష్, మాజీ ఎంపీపీ దేవానందం, మాజీ జెడ్పిటిసి సుధాకర్ రెడ్డి లతో కలిసి విలీన గ్రామాలలో ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి పర్యటించారు. ఈ సందర్భంగా పెండింగ్ పనులు, నూతనంగా చేపట్టబోయే అభివృద్ధి పనులపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఎనిమిది గ్రామాల పరిధిలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశించారు. కిష్టారెడ్డిపేట గ్రామ పరిధిలోనీ జిల్లా పరిషత్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల భవన నిర్మాణ పనులు నత్త నడక కొనసాగడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. రాబోయే విద్యా సంవత్సరం ప్రారంభమయ్యే లోపు పనులు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. వడక పల్లి గ్రామంలో గల పురాతన కోటను అభివృద్ధిపరిచేందుకు హెచ్ఎండిఏ నిధులు మంజూరు చేసిందని తెలిపారు. 9 కోట్ల 80 లక్షల రూపాయలతో కోట చుట్టూ రాక్ పార్కు అభివృద్ధి చేసేందుకు నిర్ణయించినట్లు తెలిపారు. పూర్తిస్థాయిలో సర్వే నిర్వహించి.. అతి త్వరలో పార్కు నిర్మాణానికి శంకుస్థాపన చేయబోతున్నట్లు తెలిపారు. సుల్తాన్పూర్ గ్రామంలో మోల్డ్ టెక్ పరిశ్రమ సహకారంతో ఒక కోటి రూపాయలతో ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల భవన నిర్మాణానికి శంకుస్థాపన చేయబోతున్నట్లు తెలిపారు. సుల్తాన్పూర్ లో నూతనంగా నిర్మించిన ఫంక్షన్ హాల్, మల్లన్న దేవాలయాన్ని అతి త్వరలో ప్రారంభించనున్నట్లు తెలిపారు. అమీన్పూర్, పటాన్చెరు సర్కిళ్ల పరిధిలో జనాభాకు అనుగుణంగా మరో ఐదు డివిజన్లు ఏర్పాటు చేయాలని ఇప్పటికే ప్రభుత్వానికి విన్నవించడం జరిగిందని తెలిపారు. ఇందుకు అనుగుణంగా ప్రభుత్వం నిర్ణయం తీసుకుంటుందని ఆయన ఆశభావం వ్యక్తం చేశారు. ప్రభుత్వం అందించే నిధులతో పాటు సి ఎస్ ఆర్ నిధులతో అభివృద్ధిని పరుగులు పెట్టించబోతున్నట్లు తెలిపారు. అనంతరం దయరా గ్రామంలో యూత్ బిల్డింగ్ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు సత్యనారాయణ, రాజు, కృష్ణ, పాండు, శ్రీకాంత్, మల్లేష్, భాస్కర్ గౌడ్, మల్లేష్, శ్రీకాంత్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.



# కుంభమేళ తరహాలో గోదావరి పుష్కరాలు నిర్వహిస్తాం

**బాసర అభివృద్ధికి కట్టుబడి ఉన్నాం**

**జిల్లా ఇన్చార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు**



**బాసర వజ్రభారతి న్యూస్ ఏప్రిల్ 03 జిల్లా స్టాఫ్ రిపోర్టర్:** నిర్మల్ జిల్లా బాసర జ్ఞాన సరస్వతీ అమ్మవారి పుణ్యక్షేత్రంనందు కుంభమేళ తరహాలో గోదావరి పుష్కరాలను నిర్వహిస్తామని ఇప్పటినుండే పనులు ప్రారంభించడం జరుగుతుందని జిల్లా ఇన్చార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. ఈనెల 6న బాసరకు ముఖ్యమంత్రి రానుండడంతో ఏర్పాట్ల విషయమై చర్చించిన సందర్భంగా జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్,ఎమ్మెల్యే పవార్ రామరావ్ పటేల్ తో కలిసి ఆయన ప్రెస్ మీట్ లో మాట్లాడారు.బిఆర్ఎస్ ప్రభుత్వ హాయంలో బాసర అమ్మవారి ఆలయం ఎలాంటి అభివృద్ధికి నోచుకోలేదన్నారు. అందుకే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బాసర ఆలయ అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించడం జరిగిందన్నారు. అందులో భాగంగానే బాసర మాస్టర్ ప్లాన్ కు 180 కోట్ల రూపాయల నిధులు, ముధోల్ లో ఇంటిగ్రేటెడ్ పాఠశాల ఏర్పాటుకు 200 కోట్ల రూపాయల నిధులు కేటాయించడం జరిగిందన్నారు. పుష్కరాల వరకు పనులు పూర్తి చేసేలా చర్యలు చేపడతామన్నారు. వెనుకబడిన ఉమ్మడి అదిలాబాద్ జిల్లాను అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడమే తమ ధ్యేయమన్నారు. అదేవిధంగా కార్మిక శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి సైతం బాసరలో పర్యటించారు.

# ఇన్ఫోసిస్ పేరుతో రూ.6.3 కోట్లు దోచుకున్న ఘరానా మోసగాళ్లు

ప్రముఖ టెక్ దిగ్గజం ఇన్ఫోసిస్ కు చెందిన సీఎస్ఆర్ అధికారులుగా నమ్మబలికి, మర్కంటైల్ అనే కంపెనీ నుంచి రూ.6.3 కోట్లు దోచుకున్న సంఘటన మైసూర్‌లో వెలుగు చూసింది. కంపెనీ ప్రతినిధుల ఫిర్యాదుతో మైసూరు సైబర్ పోలీసులు కేసు నమోదు చేసుకున్నారు. ఇందుకు సంబంధించి పోలీసులు గగన్, నీలాద్రి, ప్రసాద్ మిశ్రా, జె. హర్ష అనే వ్యక్తులపై కేసు నమోదు చేశారు.కంపెనీ ప్రతినిధులకు గగన్ మొదట ఫోన్ చేసి ఇన్ఫోసిస్ ప్రాంతీయ కార్పొరేట్ సామాజిక బాధ్యతల విభాగం అధికారిని అని పరిచయం చేసుకున్నాడు. మర్కంటైల్ కంపెనీ నిర్వహిస్తున్న 'హెగ్గుంజే రాజీవ్ శెట్టి ఛారిటబుల్ ట్రస్ట్'కు కోట్లాది రూపాయల నిధులు ఇప్పిస్తానని నమ్మబలికాడు. మంగళూరు, ఉడిపిలలో ఆ కంపెనీ నిర్వహిస్తున్న ట్రస్టు కార్యకలాపాలను పరిశీలిస్తామని చెప్పాడు.నిపుణుల పేరుతో కొంతమంది అనుచరులను పంపించాడు. ట్రస్టులకు నిధులు ఇస్తామని, అయితే అంతకుముందు ఎర్నెస్ట్ మనీ డిపాజిట్ చేయాలని కంపెనీ ప్రతినిధులకు సూచించాడు. దశలవారీగా వివిధ రూపాల్లో రూ.6.3 కోట్లు బదిలీ చేయించుకున్నారు. ఆ తర్వాత మర్కంటైల్ కంపెనీ నిర్వహిస్తున్న ట్రస్టులు, ఆరోగ్య కేంద్రాలకు రూ.178 కోట్ల నిధులు విడుదల చేస్తున్నట్లు గత సంవత్సరం అక్టోబర్‌లో ఒక పత్రాన్ని సృష్టించారు. దానిని నిజమని నమ్మిన మర్కంటైల్ ప్రతినిధులు నగదు ఇచ్చారు. అయితే నెలలు గడిచినా నిధులు సంస్థ ఖాతాల్లోకి రాకపోవడంతో మోసపోయామని గుర్తించి సైబర్ పోలీసులకు ఫిర్యాదు చేశారు.

# చొరబాటుదారులు నాలుగు పెళ్లిళ్లు చేసుకోకుండా యూసీసీ అడ్డుకుంటుంది: అమిత్ షా



చొరబాటుదారులు నాలుగు పెళ్లిళ్లు చేసుకోకుండా ఉమ్మడి పౌరస్మృతి (యూసీసీ) ద్వారా అడ్డుకునే వీలుంటుందని కేంద్ర హోంమంత్రి అమిత్ షా అన్నారు. అసోంలోని గోల్‌పడా జిల్లాలో జరిగిన ఎన్నికల ర్యాలీలో ఆయన మాట్లాడుతూ, ఆదివాసీల అభివృద్ధి కోసం ప్రధాని నరేంద్రమోదీ, అసోం ముఖ్యమంత్రి హిమంతబిశ్వ శర్మ రోడ్ మ్యాప్ సిద్ధం చేశారని అన్నారు. మోదీ నాయకత్వంలో ఆదివాసీ మహిళ దేశ ప్రథమ పౌరురాలు అయ్యారని అన్నారు.గిరిజన ప్రాంతాల్లో యూసీసీని బలవంతంగా రుద్దుతున్నారని కాంగ్రెస్ విమర్శలు చేయడం విడ్డూరంగా ఉందని అన్నారు. చొరబాటుదారులు అక్కడి ఆదివాసీ మహిళలను వివాహం చేసుకోవడం ద్వారా రాజకీయ పలుకుబడిని సంపాదించడానికి ప్రయత్నించారని, ఇది ఉద్రిక్తతలకు దారితీస్తోందని అన్నారు.తాము అధికారంలోకి వస్తే అక్రమ చొరబాట్ల విషయంలో కఠినంగా వ్యవహరిస్తామని స్పష్టం చేశారు. అసోంలో తమకు మరో ఐదేళ్ల సమయం ఇవ్వాలని కోరారు. రాష్ట్రానికి పూర్తిగా చొరబాటుల నుంచి విముక్తి కలిగేలా చర్యలు తీసుకుంటామని ఆయన అన్నారు. అసోంలో యూసీసీని అమలు చేస్తామని అమిత్ షా అన్నారు.

# నిర్మల్ బుద్ధ విహార్ లో 19 వ రోజు కొనసాగిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జ్ఞాన దీక్ష,భీమ్ దీక్షలు

## మహనీయుల బాటల్లోనే నడవాలి.. నిర్మల్ బుద్ధవిహార్ కమిటీ



**నిర్మల్ వజ్రభారతి న్యూస్ ఏప్రిల్ 03 జిల్లా స్టాఫ్ రిపోర్టర్:** నిర్మల్ జిల్లా కేంద్రంలోని నిర్మల్ బుద్ధ విహార్ లో నిర్మల్ బుద్ధ విహార్ కమిటీ ఆధ్వర్యంలో 19 వ రోజు కొనసాగిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జ్ఞాన దీక్ష భీమ్ దీక్షలు ముందుగా గౌతమ బుద్ధుడు విగ్రహానికి,డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్,సామ్రాట్ అశోక చక్రవర్తి, మహాత్మ జ్యోతిరావు పూలే,చిత్రపటాలకు జ్యోతి ప్రజ్వలన చేసి పూలమాలలు వేసి పంచశీల ప్రార్థన చేశారు. సారంగాపూర్ మండలంలోని మలక్ చించోలి గ్రామానికి చెందిన అంబేద్కర్ యువజన సంఘం నాయకుడు సాయేందర్ అంబేద్కర్ భీమ్ దీక్ష జ్ఞానదీక్షలను స్వీకరించారు.తెల్లని డ్రెస్సులు నీలి కండువాలు ధరించారు మహనీయుడు మాన్యశ్రీ కాన్షిరాం జయంతి రోజు ప్రారంభమైన ఈ దీక్ష లు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వరకు కొనసాగనున్నాయి.ఇంకా ఎవరైన దీక్ష స్వీకరించదలిచిన వారు మధ్యలో ఎప్పుడైన స్వీకరించవచ్చు అని అన్నారు.ఈ కార్యక్రమంలో నిర్మల్ బుద్ధ విహార్ కమిటీ అధ్యక్షులు కుంటోల్ల వెంకటస్వామి, ప్రధాన కార్యదర్శి మధుకర్ మునేశ్వర్,భారతీయ బౌద్ధ మహాసభ జిల్లా అధ్యక్షులు కొంతం మురళీధర్,అంబేద్కర్ యువజన సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ఈరోల్ల పురుషోత్తం,సారంగాపూర్ మండల అధ్యక్షులు పిల్లి నాగయ్య,దమ్మ సేవకులు పిల్లి సిద్ధార్థ,సింగరి జగదీశ్వర్,కే.శ్రీనివాస్ లు తదితరులు పాల్గొన్నారు. అనంతరం కుంటోళ్ల వెంకటస్వామి గ్రంథ పఠనం చేశారు.పండ్ల రసాలు పంపిణీ చేసి వందన సమర్పణతో ముగించారు.

# ఢిల్లీని వణికించిన భూప్రకంపనలు... పరుగులు తీసిన జనం



దేశ రాజధాని ఢిల్లీతో పాటు, పరిసర ప్రాంతాల్లో శుక్రవారం నాడు భూమి కంపించింది. ఈ భూప్రకంపనలతో ప్రజలు తీవ్ర భయాందోళనకు గురై ఇళ్లు, కార్యాలయాల నుంచి బయటకు పరుగులు తీశారు. ప్రాథమిక సమాచారం ప్రకారం, ఈ ఘటనలో ఎలాంటి ప్రాణ, ఆస్తి నష్టం జరిగినట్లు వార్తలు రాలేదు. ఢిల్లీ, నోయిడా, గురుగ్రామ్, ఘజియాబాద్, ఫరీదాబాద్‌తో పాటు ఉత్తరప్రదేశ్, హర్యానాలోని కొన్ని ప్రాంతాల్లో ప్రకంపనల ప్రభావం స్పష్టంగా కనిపించింది. కొన్ని సెకన్ల పాటు భూమి కంపించడంతో ఇళ్లలోని ఫ్యాన్లు, ఇతర వస్తువులు ఊగిపోయాయని స్థానికులు తెలిపారు. ఆఫీసుల్లో పనిచేస్తున్న ఉద్యోగులు కూడా భవనాలను ఖాళీ చేసి, సమీపంలోని ఖాళీ ప్రదేశాలకు చేరుకున్నారు. చాలామంది తమ అనుభవాలను సోషల్ మీడియా వేదికగా పంచుకున్నారు.ప్రస్తుతానికి ఎలాంటి నష్టం జరగలేదని అధికారులు చెబుతున్నారు. భూకంప కేంద్రం ఎక్కడ ఉంది, రిక్టర్ స్కేలుపై దాని తీవ్రత ఎంత నమోదైందనే వివరాలను ఇంకా అధికారికంగా వెల్లడించలేదు. అత్యవసర సేవల బృందాలను అప్రమత్తం చేసినప్పటికీ, ఎలాంటి సహాయక కాల్స్ అందలేదని తెలిసింది. అటు, జమ్ముకశ్మీర్ ప్రాంతంలోనూ ప్రకంపనలు వచ్చినట్టు తెలుస్తోంది. వీటి తీవ్రత రిక్టర్ స్కేలుపై 5.9గా నమోదైనట్టు సమాచారం. ఢిల్లీ-ఎన్‌సీఆర్ ప్రాంతం భూకంపాల పరంగా అత్యంత ప్రమాదకరమైన 'సిస్మిక్ జోన్ 4' పరిధిలోకి వస్తుంది. ఈ కారణంగా ఇక్కడ స్వల్ప ప్రకంపనలు కూడా విస్తృత ప్రాంతంలో ప్రభావం చూపుతాయి. ప్రజలు ఆందోళన చెందవద్దని, ప్రశాంతంగా ఉండాలని అధికారులు సూచించారు. తదుపరి ప్రకంపనలు వచ్చే అవకాశం ఉన్నందున భద్రతా ప్రమాణాలు పాటించాలని కోరారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# అమరావతి ప్లాన్-బిపై జగన్ ఆలోచన ఇదే: సజ్జల



రాజధానిపై తమ పార్టీకి స్పష్టమైన వైఖరి ఉందని వైసీపీ స్టేట్ కోఆర్డినేటర్ సజ్జల రామకృష్ణారెడ్డి అన్నారు. అమరావతి పేరుతో చంద్రబాబు శాశ్వతంగా దోచుకోవాలనే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. అమరావతి అప్పులు రాష్ట్రానికి భారంగా మారాయన్నారు. పార్టీ అధినేత జగన్ మోహన్ రెడ్డి ప్రతిపాదించిన మచిలీపట్నం-విజయవాడ-గుంటూరు (మావిగన్) గ్రోత్ కారిడార్‌తోనే తక్కువ ఖర్చుతో నిజమైన అభివృద్ధి సాధ్యమని సజ్జల పునరుద్ఘాటించారు. ఈ 'ప్లాన్-బీ' ఆలోచనలను గ్రామస్థాయిలోకి పార్టీ శ్రేణులు తీసుకెళ్లాలని ఆయన సూచించారు. నిన్న ఆయన పార్టీ రీజనల్ కోఆర్డినేటర్లు, జిల్లా అధ్యక్షులు, ఎమ్మెల్యేలు, నియోజకవర్గ సమన్వయకర్తలతో టెలికాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడారు. ఈ సందర్భంగా రాజధాని అంశంపైనా ఇతర విషయాలపైనా దిశానిర్దేశం చేశారు. తిరుమల పవిత్రతకు భంగం కలుగుతోందని ఆరోపిస్తూ, టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడిని తక్షణమే పదవి నుంచి తొలగించాలని ఆయన డిమాండ్ చేశారు. భక్తుల మనోభావాలను ప్రభుత్వం ఏమాత్రం పట్టించుకోవడం లేదని విమర్శించారు. చైర్మన్‌ను తొలగించాలనే డిమాండ్‌తో ఏప్రిల్ 4న రాష్ట్రవ్యాప్తంగా ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించాలని పార్టీ శ్రేణులకు ఆయన పిలుపునిచ్చారు. అలాగే, ఓటర్ల జాబితాల విషయంలో అప్రమత్తంగా ఉండాలని, పార్టీ కమిటీల నిర్మాణం పూర్తి చేయాలని సజ్జల ఆదేశించారు.

## ఎడిటోరియల్



**కొలికపూడి తరచూ కాంట్రవర్సీకి కేరాఫ్ అవుతూ..పార్టీకి, క్యాడర్‌కు తలనొప్పిగా మారారన్న చర్చ జరుగుతోంది. వివాదాలే ఆయనను వెతుక్కుంటూ వస్తున్నాయో లేక ఆయనే కాంట్రవర్సీకి తెరలేపుతున్నారో తెలియదు కానీ..ఎమ్మెల్యే కొలికపూడి తీరు ఎప్పుడూ హాట్ టాపిక్ ఉంటోంది. పార్టీ తరఫున బలమైన వాయిస్ వినిపించి..అధికారంలోకి వచ్చాక ఆయనే సమస్యగా మారారన్న టాక్ వినిపిస్తోంది. అధికార పార్టీలో ఉండి..స్వపక్షంలో విపక్షంలా సొంత ఎజెండాతో, తన అభిప్రాయాలను వ్యక్తం చేస్తూ ఎప్పుడూ ఏదో ఒక వివాదానికి తెరలేపుతూ తాను చిక్కుల్లో పడటమే**

# మారేది లేదంటున్న కొలికపూడి

**కాదు..పార్టీని కూడా ఇరకాటంలో పడేస్తున్నారు.**

ఎంపీ కేశినేని చిన్నితో వివాదం..వాట్సప్ స్టేటస్‌లతో రచ్చరచ్చ చేశారు. టీడీపీ పెద్దలు పలుసార్లు ఆయనను పిలిచి మాట్లాడారు. అధిష్టానం సీరియస్ కావడంతో అప్పుడప్పుడు సైలెంట్ అవుతున్నారు. తనకేం తెలియదు..ఏ కాంట్రవర్సీతో ఏ సంబంధం లేదన్నట్లుగా బిహేవ్ చేస్తున్నారు. సడెన్‌గా మళ్లీ ఏదో ఒక వాట్సప్ పోస్ట్, స్టేటస్‌తో వార్తల్లో నిలుస్తున్నారు కొలికపూడి.పరోక్షంగా ప్రభుత్వ పనితీరును విమర్శిస్తున్నట్లు వాట్సప్ స్టేటస్ పెట్టిన ఎమ్మెల్యే కొలికపూడి అధిష్టానం నుంచి చీవాట్లు తిన్నారు. అసెంబ్లీ సమావేశాలకు ముందు పల్లె కన్నీరు పెడుతోంది అంటూ కొలికపూడి పెట్టిన పోస్టు కలకలం రేపింది. అధికార పార్టీ ఎమ్మెల్యేగా ఉండి ప్రభుత్వ పాలనను విమర్శించేలా పోస్టులు పెట్టి అధిష్టానం ఆగ్రహానికి గురయ్యారు ఎమ్మెల్యే.అసెంబ్లీ సమావేశాల ప్రారంభం రోజు కొలికపూడిని పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు తీవ్రస్థాయిలో మందలించినట్లు వార్తలు వచ్చాయి. ఈ విషయమై సీఎం సీరియస్‌గా ఉన్నారని, ఇకపైనా ఇలాగే వ్యవహరిస్తే ఎమ్మెల్యేగా గుర్తించడం కూడా మానేస్తామంటూ తేల్చి చెప్పారంటూ ప్రచారం జరిగింది. ఇది జరిగిన రెండు రోజులుకు మంత్రి నారా లోకేశ్ శాసనసభ్యులకు ఇచ్చిన విందులో కొలికపూడి కనిపించారు. దీంతో అధిష్టానంతో ఆయనకు సఖ్యత కుదిరిందనే అభిప్రాయం వ్యక్తమైంది.లేటెస్ట్‌గా కొలికపూడి పెట్టిన పోస్టు మరోసారి చర్చకు దారితీసింది. ఎప్పుడూ విలక్షణంగా పనిచేసే క్రమంలో వివాదాల్లో చిక్కుకుంటున్న ఎమ్మెల్యే కొలికపూడి ఈ సారి అత్యంత జాగ్రత్తగా వాట్సప్ పోస్టు రాశారు. అయితే ఆయన తన వాట్సప్ పోస్టులో వైసీపీ పార్టీ పేరు ప్రస్తావించడం తీవ్ర చర్చకు దారితీసింది.సీఎం చంద్రబాబు డైరెక్షన్స్ ప్రకారం బడ్జెట్‌పై సలహాలు సూచనల కోసం నియోజకవర్గంలో రౌండ్ టేబుల్ సమావేశాన్ని పెట్టాలని భావించిన ఎమ్మెల్యే..ఆ సమావేశానికి వైసీపీతో పాటు ఇతర పార్టీలను ఆహ్వానించారు. మిగతా కూటమి ఎమ్మెల్యేలకు భిన్నంగా కొలికపూడి వ్యవహరించడం చర్చనీయాంశం అయింది. ఈ విషయంపై పార్టీ అధిష్టానం నిలదీస్తే, తనకు రాజకీయంగా అనుభవం లేదని, ఎలా నడుచుకోవాలో మార్గనిర్దేశం చేయాలని సీనియర్లు తనకు సహకరించాలని కొలికపూడి కోరినట్లు వార్తలు వచ్చాయి.అయితే కొలికపూడి సహజ శైలినే ఆయనను కాంట్రవర్సీల్లోకి లాగుతుందన్న చర్చ జరుగుతోంది. వచ్చే ఎన్నికల్లో తనకు టికెట్ దక్కదేమోనన్న అసంతృప్తి ఒకటి అయితే..తన ఎజెండా ప్రకారం పనిచేసుకుంటూ పోవడమే కొలికపూడిని కాంట్రవర్సీల్లో పడేస్తుందని అంటున్నారు. గతంలో సివిల్ సర్వీసెస్ పరీక్షల కోసం శిక్షణ, మార్గ దర్శకత్వం అందించిన ఆయన..ఆ తర్వాత ప్రజా ఉద్యమాల్లో పనిచేశారు. అమరావతి రైతుల పక్షాన గళమెత్తి నిత్యం టీవీ డిబేట్లలో కూర్చొని పాపులర్ అయిపోయారు.కానీ ఎమ్మెల్యే అయినప్పటి నుంచి ఉన్న పాపులారిటీ పోయేలా బిహేవ్ చేస్తున్నారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు..పైగా ప్రజా ఉద్యమాల్లో ఉన్నప్పుడు సమస్యలపై ఎలా గళమెత్తినా నడుస్తుంది. కానీ అధికార పార్టీ ఎమ్మెల్యేగా ఉండి ఏ నెగెటివ్ కామెంట్ చేసినా అది ప్రభుత్వానికి, సీఎంకు బ్యాడ్‌నేమ్‌ను తెచ్చి పెడుతుందని అంటున్నారు. అందుకే పబ్లిక్ వాయిస్‌గా సక్సెస్ అయిన కొలికపూడి..పొలిటీషియన్‌గా నిలదొక్కుకోలేకపోతున్నారన్న టాక్ వినిపిస్తుంది.ఏదైనా ఘాటుగా మాట్లాడటం ఆయన స్టైల్. పైగా పార్టీ అంతర్గత సమావేశాల్లో మాట్లాడాల్సిన అంశాలను బహిరంగ సభల్లో ప్రస్తావించి..పార్టీ కంటే తానే సుప్రీం అన్నట్లుగా కొలికపూడి వ్యవహరిస్తున్నారన్న అభిప్రాయాలు ఉన్నాయి. ఇప్పటికే లోకేశ్‌తో భేటీ అయి సఖ్యతతో ఉన్నట్లు కనిపించిన కొలికపూడిని..పూర్తిగా దారిలోకి తీసుకురావాలని కోరుతున్నారట తిరువూరు టీడీపీ నేతలు.

# దూసుకు వస్తున్న ఎఐ..అప్రమత్తతే ముఖ్యం !



భారత్‌ను గ్లోబల్ సౌత్‌కు సాంకేతిక కేంద్రంగా నిలబెట్టాలన్న లక్ష్యంతో ఈ సదస్సు నిర్వహిస్తున్నట్లు చెబుతున్నారు. అయితే, ఆ దిశలో తీసుకుంటున్న చర్యలేంటన్నది చర్చకు రావాలి. అంతర్జాతీయ స్థాయిలో నాయకత్వం వహించే సంగతి అలా ఉంచితే ప్రపంచ స్థాయికి సరితూగే లేదా దగ్గరగా ఉన్న పునాది స్థాయి వ్యవస్థ కూడా మన దగ్గర లేదు. ఈ రంగంలో ఇప్పటికే నాయకత్వం వహిస్తూ ప్రపంచానికి దిశా నిర్దేశర చేస్తున్న అమెరికా, చైనాలు పెద్ద ఎత్తున నైపుణ్యాలను, పరిశోధనలను విస్తృతం చేస్తుండగా, మనం ఏం చేయాలి, ఎలా చేయాలి అన్న దాని దగ్గరే ఉన్నాం. అనేకమంది మేధావులు మనచెంత ఉన్నారు. ఎఐ కి సంబంధించిన అనేక విషయాలను అంతర్జాతీయంగా గుర్తించిన నిపుణులు మనవాళ్లలో ఉన్నారు. ఫౌండేషన్ మోడల్ సంగతి అలా ఉంచితే, లార్జ్ మోడల్స్ ట్రైనింగ్‌కు అవసరమైన హైపర్ స్కేల్ డేటా సెంటర్లు కూడా అందుబాటులో లేవు. ఇవేవీ లేకుండా గ్లోబల్ లీడర్‌షిప్ గురించి, అప్పుడు వెల్లువెత్తే అవకాశాల గురించి మాట్లాడటం ఆకాశానికి నిచ్చెనలు వేయడమే అవుతుంది. సవాళ్లను గుర్తించి, అందుకు సమాధానాలను వెతుక్కునే సమయమిది. ఇంపాక్ట్ సమ్మిట్ కోసం నీతి ఆయోగ్ రూపొందించిన నివేదిక ప్రకారం ఎఐ రంగంలో మన దేశం పూర్తిస్థాయిలో సన్నద్ధం కావడానికి మరో పది నుండి ఇరవై ఏళ్లు పడుతుందని అంటున్నారు. 2047 నాటికి ఎఐ రంగంలో భారత్‌ను సూపర్ పవర్‌గా నిలపనున్నట్లు ప్రధాని నరేంద్రమోడీ చెప్పారు. 'కేవలం ఎఐ వినియోగదారునిగా కాకుండా ఎఐ సృష్టికర్తగా, ఎఐ విప్లవంలో భాగస్వామి దశ నుండి దానిని శాసించే స్థాయికి ఎదిగేలా తీర్చిదిద్దుతున్నాం' అని మోడీ అన్నారు. ఎఐ సదస్సులో ఇదే విషయం చెప్పారు. కొత్త సాంకేతికతను భారత్ ఎప్పటికప్పుడు అందిపుచ్చుకుంటోంది. ప్రతిభావంతులకు స్వర్గధామంగా భారత్ ఉంది. ఏఐ కేంద్రంగా ఇండియా మారుతోంది. ఏఐ అనేది ఓ పరివర్తన శక్తి. దాన్ని దుర్వినియోగం చేస్తే విధ్వంసానికి దారితీస్తుంది. ఏఐ అనేది యువత, భారత్‌కు కొత్త విశ్వాసం, ఆస్తిగా ఉంది. తొలినాళ్లలో ఏఐపై అనేక సందేహాలు వచ్చాయి. కానీ ఇప్పుడు ఏఐని యువత ప్రయోజనకరంగా ఉపయోగిస్తోంది. వివిధ రంగాల సమస్యలకు ఏఐ పరిష్కారం చూపుతోందని మోదీ తెలిపారు. శాస్త్ర సాంకేతిక రంగాల్లో శరవేగంగా మార్పులు చోటుచేసుకుంటున్న ప్రస్తుత తరుణంలో అప్పటికి పరిస్థితులు ఎలా ఉంటాయో, ఏ కొత్త సాంకేతికత ఉనికిలోకి వస్తుందో తెలియదు! మరోవైపు ప్రపంచంలో ఎఐ అభివృద్ధి విస్ఫోటనం చెందుతోంది. శక్తివంతమైన నమూనాలకు శిక్షణ ఇచ్చే కంప్యూటింగ్ శరవేగంగా పెరుగుతోంది. ప్రత్యేకమైన చిప్‌ల తయారీ కోసం పెద్దఎత్తున పోటీ జరుగుతోంది, భారీ టెక్ సంస్థలు ఎఐలోకి పెద్ద మొత్తాలను కుమ్మరిస్తున్నాయి. 2024 నుండి అమెరికా, చైనాలు ఈ రంగంపై దృష్టి సారించి భారీ మొత్తంలో ఖర్చు చేస్తున్నాయి. మన దేశంలో ఈ రంగ అభివృద్ధి కోసం ఇప్పుడిప్పుడే పరిశోధనలు మొదలయ్యాయి. మరోవైపు ఎఐ వద్ధి పేరుతో వ్యక్తిగత గోప్యతకు ముప్పు తలెత్తే ప్రమాదం ఉంది. ఉద్యోగ, ఉపాధి అవకాశాలపై ప్రభావం పడనుంది. న్యాయవ్యవస్థలో కూడా ఎఐ వినియోగంపై జాగ్రత్త అవసరమని ఇటీవల సుప్రీంకోర్టు సూచించింది. ఆరోగ్య రంగంలోనూ ఇటువంటి ఆందోళనలే వ్యక్తమవుతున్నాయి. మీడియా, రాజకీయ రంగాల్లో డీప్‌ఫేక్‌ల భయాలు ఇప్పటికే ప్రారంభమైనాయి. పెద్ద టెక్ సంస్థల ఆధిపత్యం పెరిగితే డేటా, మౌలిక వసతులు వారి చేతుల్లోనే కేంద్రీకృతమయ్యే ప్రమాదం ఉంది. వీటన్నింటిని దృష్టిలో ఉంచుకుని బలమైన పారదర్శక చట్టాలు, డేటా రక్షణ, నైతిక నియంత్రణ, సమగ్ర శిక్షణ విధానాలను రూపొందించాల్సి ఉంది. దేశంలో ఉన్న యువశక్తిని సమర్ధవంతంగా వినియోగిం చుకోవడంతో పాటు, డేటా సెంటర్లు, ఫౌండేషన్ మోడల్స్, చిప్ తయారీ వంటి అంశాలపై దృష్టి సారించాలి. ఢిల్లీ ఎఐ సదస్సులో చోటుచేసుకున్న సాంకేతిక లోపాలతో పాటు, మేడ్ ఇన్ చైనా రోబోడాగ్‌ను తమ సొంత ఆవిష్కరణగా ప్రకటించుకుని నగుబాటైన గల్గోటియాస్ యూనివర్శిటీ నిర్వాకం అంతర్జాతీయ వేదికపై దేశ ప్రతిష్టను మసకబార్చాయి. భవిష్యత్తులో ఇటువంటివి జరగకుండా చూడాలి. అన్నింటికి మించి నిరుద్యోగానికి సవాల్‌గా మారిన ఐఎని ఎలా అధిగమించాలన్న దానిపై ప్రయత్నాలు జరగాలి.

ఎఐ దుష్పలితాలను చర్చించడం ద్వారా యువత భవిష్యత్ గురించి ఇప్పుడు ప్రపంచం ఆలోచించాలి. ఎఐతో పెనుముప్పు తప్పదని ప్రఖ్యాత కంపెనీలు, నిపుణులు హెచ్చరిస్తున్న వేళ దీనిపై ప్రధానంగా చర్చించాలి. ఎందుకంటే నిరుద్యోగాన్ఇన ఇది పెంచి పోషించడం ఖాయమని అంటున్నారు. దేశ రాజధాని ఢిల్లీలో జరుగుతున్న 'ఇండియా–ఎ.ఐ ఇంపాక్ట్ సమ్మిట్–2026' సందర్భంగా ప్రధానంగా దుష్పలితాలను చర్చించాలి. ఉద్యోగావకాశాలు పోతాయని అంటున్నప్పుడు దాని ప్రభావంతో జరిగే నష్టాన్ని చర్చించి, ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలి. ప్రాథమిక స్థాయి వ్యవస్థను పూర్తి స్థాయిలో స్వదేశీ పునాదిమీద ఏర్పాటు చేసుకోవడం భవిష్యత్తులో అన్ని విధాల మేలు చేస్తుందని నిపుణులు సూచిస్తున్నారు. అయితే, ఎలాంటి ముప్పు ఏర్పడబోతుందో అన్నది ప్రధానంగా ఎఐ సమ్మిట్‌లో చర్చిస్తే మంచిది. కేంద్రంలోని నరేంద్రమోడీ ప్రభుత్వం ఆ దిశలో నిపుణులతో కమిటీ వేసి చర్చించి, ఉపద్రవానికి ముందే చర్యలకు పూనుకోవాలి. ఢిల్లీ వేదికగా అట్టహాసంగా నిర్వహిస్తున్న ఎఐ సదస్సులో ఈ మేరకు ప్రకటన రావాల్సి ఉంది.

## విటమిన్ బి7 ఉండే ఈ ఆహారాలను తీసుకోండి.. ఆరోగ్యంగా ఉండండి..

మెరిసే, అందమైన, ఒత్తైన జుట్టును సొంతం చేసుకోవాలని ప్రతి ఒక్కరు కోరుకుంటారు. దీని కోసం ఎన్నో రకాల ప్రయత్నాలు కూడా చేస్తూ ఉంటారు. ఖరీదైన నూనెలను, సీరమ్ లను వాడడం, హెయిర్ ప్యాక్ లను వాడడం వంటివి కూడా చేస్తూ ఉంటారు. అయినప్పటికీ చాలా మంది వారు కోరుకున్న జుట్టును పొందలేకపోతున్నారు. జుట్టు అందంగా, ఆరోగ్యవంతంగా ఉండాలంటే హెయిర్ ప్రొడక్ట్స్ ను వాడడంతో పాటు పోషకాహారాన్ని తీసుకోవాలని నిపుణులు చెబుతున్నారు. జుట్టు పెరుగుదలకు విటమిన్ బి7 ఎంతో అవసరం. దీనిని బయోటిన్ అని కూడా పిలుస్తారు. జుట్టు, చర్మం, గోళ్ల ఆరోగ్యానికి ఈ విటమిన్ ఎంతో అవసరం. శరీరానికి విటమిన్ బి7 తగినంత అందినప్పుడు మాత్రమే జుట్టు ఆరోగ్యం మెరుగుపడడంతో పాటు జుట్టు సంబంధిత సమస్యలు రాకుండా ఉంటాయి. జుట్టు ఆరోగ్యంగా ఉండాలనుకునే వారు జుట్టు సమస్యలు ఎక్కువగా ఉన్నవారు బయోటిన్ ఎక్కువగా ఉండే ఆహారాలు తీసుకోవాలి. కనుక బయోటిన్ ఎక్కువగా ఉండే ఆహరాల గురించి ఇప్పుడు తెలుసుకుందాం. బయోటిన్ ఎక్కువగా ఉండే ఆహారాల్లో గుడ్డు కూడా ఒకటి. ఇది జుట్టు ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుంది. గుడ్డును ఉడికించి తీసుకోవడం వల్ల జుట్టు ఆరోగ్యం మెరుగుపడుతుంది. బాదంపప్పులో కూడా బయోటిన్ ఎక్కువగా ఉంటుంది. వీటిని తీసుకోవడం వల్ల ఆరోగ్యకరమైన కొవ్వులు అంది జుట్టు మెరుస్తుంది. చిలగడదుంపలను తీసుకోవడం వల్ల కూడా జుట్టు ఆరోగ్యం మెరుగుపడుతుంది. దీనిలో బయోటిన్ తో పాటు బీటాకెరోటీన్ సమృద్దిగా ఉంటుంది. వీటిని తినడం వల్ల తలచర్మ ఆరోగ్యం కూడా మెరుగుపడుతుంది. ఆహారంలో భాగంగా పాలకూరను తీసుకోవడం వల్ల అందమైన జుట్టును సొంతం చేసుకోవచ్చు. పాలకూరను తీసుకోవడం వల్ల బయోటిన్ తో పాటు ఐరన్ కూడా లభిస్తుంది. ఇవి జుట్టు ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయి. సాల్మన్ చేపలను తీసుకోవడం వల్ల జుట్టు అందంతో పాటు ఆరోగ్యం కూడా పెరుగుతుంది.

## ఎన్నికల ఫలితాలు పనితీరుకు గీటురాయి కాదు !

**రే**వంత్‌రెడ్డి ప్రభుత్వం ఇప్పటి వరకు ప్రయోజనాత్మక నిర్ణయాలు ఇంకా తీసుకోలేదు. అయితే వరుస ఎన్నికల్లో గెలవడం వల్ల అధిష్టానం వద్ద మార్కులు కొట్టేశారు. మంత్రులంతా కలసి కాంగ్రెస్ అగ్రనేతలు ఖర్గే, రాహుల్‌ను కలిసి శహభాష్ అనిపించుకున్నారు. ఇలాగే పనిచేయండని కాంగ్రెస్ అగ్రనేతలు దీవించి పంపారు. ఇది మాత్రమే కాంగ్రెస్ విజయం కాదు. ఢిల్లీలో కూర్చున్న నేతలకు రాష్ట్రం ఎదుర్కొంటున్న సమస్యలపై అవగాహన లేదు. సిఎం రేవంత్ కూడా క్షేత్రస్థాయి సమస్యలపై ఇంకా దృష్టి సారించలేదు. ప్రధానంగా తాగు,సాగునీటి సమస్యలు, రైతుల నుంచి ధాన్యం సేకరణ, గిట్టుబాటు ధరలు అందించడం, నిరుద్యోగ సమస్యలు తీర్చడం వంటివన్నీ ప్రధానంగా వెన్నాడుతున్నాయి. క్షేత్రస్థాయిలో తెలంగాణలో అనేకానేక సమస్యలు వెన్నాడుతున్నాయి. కెసిఆర్ ప్రభుత్వం ఉన్న సమయంలో ఉన్న సమస్యలే ఇంకా ఉన్నాయి. అవేవీ పరిష్కారం కాలేదు. రేవంత్ సర్కార్‌పై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత ఉందన్న అభిప్రాయం రాజకీయ వర్గాల్లో బలంగా వ్యాపించిన తరుణంలో మునిసిపల్ ఎన్నికలు జరిగాయి. అంతకు ముందు పంచాయితీ, ఇంకా అంతకుముందు రెండు ఉప ఎన్నికలు జరిగాయి.



వీటన్నింటిలో కాంగ్రెస్ విజయం సాధించింది. ఇవన్నీ కూడా కాంగ్రెస్ పాలనకు గీటురాయి కాబోవు. ప్రధాన ప్రతిపక్షమైన బీఆర్ఎస్ రాష్ట్ర ప్రభుత్వంపై కొంత కాలంగా విరుచుకుపడుతోంది. రేవంత్‌రెడ్డి సర్కార్ పనైపోయినట్టేనని ప్రచారం చేస్తోంది. ఆ పార్టీ నాయకులు అది నిజమని కూడా నమ్ముతున్నారు. ఈ ప్రచారానికి తోడు ప్రభుత్వం ఏర్పడి రెండేళ్లు దాటినందున ఇటీవలి వరుస ఎన్నికల ఫలితాలపై సర్వత్రా ఆసక్తి నెలకొంది. అయితే బిఆర్ఎస్ అంచనాకు భిన్నంగా కాంగ్రెస్ పార్టీ మంచి ఫలితాలు సాధించింది. కేటీఆర్,హరీష్ రావులుకు ఈ ఫలితాలు ఓ రకంగా హెచ్చరిక లాంటివి. ఎందుకంటే గత పాలనలో తాము చేసిన పాపాలను పక్కన పెట్టి అదేపనిగా విమర్శలు చేస్తూ పోతే ప్రజలు ఆదరిస్తారని అనుకుంటున్నారు. ప్రజలు అన్ని విషయాలు తెలుసుకుంటున్నారు. ఏవరేమిటో గ్రహిస్తున్నారు. అయితే సిఎం రేవంత్ అందరినీ కలుపుకుని వరుస విజయాలను సాధిస్తున్నారు. కాంగ్రెస్ అంటేనే అసమ్మతి గుర్తుకు వస్తుంది. ఆ పార్టీలో ఎవరికి వారే ముఖ్యమంత్రి స్థాయి నాయకులమని భావిస్తారు. ఏక నాయకత్వాన్ని అంగీకరించరు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని ఇప్పటికీ తమ నేతగా అంగీకరించడం లేదు. కాంగ్రెస్ పార్టీలో ఆయన జూనియర్ అని పలువురు వ్యాఖ్యానిస్తూనే ఉన్నారు. కాంగ్రెస్‌లో సీనియర్లం అని భావిస్తున్న వాళ్లు రేవంత్‌రెడ్డి నాయకత్వాన్ని ఇప్పటికీ అంగీకరించడం లేదు. లాటరీ తగిలినట్టు రేవంత్‌రెడ్డికి ముఖ్యమంత్రి పదవి దక్కిందని బిఆర్ఎస్ చేస్తున్న ముఖ్యంగా కెటిఆర్ చేస్తున్న ఆరోపణలను వీరు కూడా భావిస్తున్నారు. కాంగ్రెస్ అధిష్టానం ఎవ్వరినీ నొప్పించకుండా వెళుతోంది. అందుకే కాంగ్రెస్ పార్టీ పరిస్థితి ఎవరికి వారే యమునా తీరే అన్నట్టుగా ఉంది. అయితే, రేవంత్‌రెడ్డి మాత్రం వ్యూహాత్మకంగా పార్టీలో, ప్రభుత్వంలో తన స్థానాన్ని సుస్థిరం చేసుకుంటూ, అగ్ర నాయకకతంవ ముందు మార్కులు కొట్టేస్తున్నారు. సందర్భం వచ్చినప్పుడు తనకున్న పట్టు ఏమిటో నిరూపించుకుంటున్నారు. మునిసిపల్ ఎన్నికల్లో మంత్రులందరికీ జిల్లాల వారీగా బాధ్యతలు అప్పగించి సమన్వయం చేసుకొని సత్ఫలితాలను సాధించారు. దాదాపు అన్ని జిల్లాల్లోనూ మంచి ఫలితాలను సాధించేలా రేవంత్‌రెడ్డి వ్యూహ రచన చేశారు. తనకంటే ఎంతో మంది సీనియర్లున్న కాంగ్రెస్‌ను ఏక తాటిపై నడిపించడంలోనూ రేవంత్‌రెడ్డి కృతకృత్యులయ్యారు. కాంగ్రెస్ సీనియర్లు కూడా తన నాయకత్వాన్ని అంగీకరించక తప్పని పరిస్థితిని కల్పిస్తూ వస్తున్నారు. రాజకీయాల్లో పార్టీలకైనా, నాయకులకైనా ఎన్నికల ఫలితాలే గీటురాయి. మొన్న పంచాయతీ ఎన్నికలు, నిన్న మునిసిపల్ ఎన్నికల్లో 60 శాతంపైగా స్థానాలను కైవసం చేసుకోవడం ద్వారా తన నాయకత్వ విషయంలో ఎదురవుతున్న ఆటంకాలను ఆయన అధిగమిస్తూ వచ్చారు. ఈ ఫలితాలతో పాటు తెలంగాణలో చోటు చేసుకుంటున్న రాజకీయ పరిణామాలు ముఖ్యమంత్రిలో ఆత్మవిశ్వాసాన్ని పెంచుతున్నట్టుగా ఉంది.



# కొత్త కథకు గ్రీన్ సిగ్నల్?

ఇటీవలే వైవాహిక జీవితంలోకి అడుగుపెట్టిన అగ్రహీరో విజయ్ దేవరకొండ.. నిదానంగా మళ్లీ కెరీర్‌పై దృష్టి సారించారు. ప్రస్తుతం ఆయన చేతిలో రెండు సినిమాలున్నాయి. వాటిలో ఒకటి రాహుల్ సంకృత్యాన్ 'రణబాలి' కాగా, రెండోది రవికిరణ్ కోలా 'రౌడీ జనార్దన'. ప్రస్తుతం ఈ రెండు సినిమాలూ నిర్మాణ దశలో ఉన్నాయి. ఇప్పుడు తాజాగా విజయ్ మరో సినిమాకు సంతకం చేసినట్టు తెలుస్తోంది. నానితో 'హాయ్ నాన్న' వంటి ఎమోషనల్ లవ్‌స్టోరీని తెరకెక్కించిన శౌర్యువ్ ఈ చిత్రానికి దర్శకత్వం వహిస్తారట. నిజానికి 'హాయ్ నాన్న' తర్వాత ఎన్టీఆర్ కోసం ఓ కథ రాసుకున్నాడు శౌర్యువ్. తారక్‌కు ఉన్న కమిట్‌మెంట్స్ వల్ల అది వర్కవుట్ కాలేదు. ఇప్పుడు అదే కథను విజయ్‌కు వినిపించాడని, విజయ్‌కు కూడా కథ నచ్చడంతో గ్రీన్ సిగ్నల్ ఇచ్చాడని ఓ వార్త ఫిల్మ్ సర్కిల్స్‌లో బలంగా వినిపిస్తున్నది. 'హాయ్ నాన్న' వంటి క్లాస్ మూవీతో ప్రేక్షక హృదయాలను టచ్ చేసిన శౌర్యవ్.. ఈసారి మాత్రం భారీ యాక్షన్ స్క్రిప్ట్‌నే సిద్ధం చేశాడట. ప్రతిష్టాత్మక కెవిఎన్ ప్రొడక్షన్స్ సంస్థ ఈ చిత్రాన్ని నిర్మించనున్నదని సమాచారం. దీనికి సంబంధించిన అధికారిక ప్రకటన త్వరలో రానున్నది.



# ధనుష్ సెట్‌లో చాలా నిశ్శబ్దంగా ఉంటాడు: సంయుక్త మీనన్

మలయాళ చిత్ర పరిశ్రమ నుండి వచ్చి, టాలీవుడ్‌లో వరుస విజయాలతో 'గోల్డెన్ లెగ్'గా గుర్తింపు తెచ్చుకున్న అందాల నటి... సంయుక్త మీనన్. బింబిసార, విరూపాక్ష వంటి చిత్రాలతో తెలుగు పరిశ్రమలో ఆమె స్టార్ హీరోయిన్‌గా ఎదిగింది. పవర్ స్టార్ పవన్ చిత్రం 'భీమ్లా నాయక్'తో సంయుక్త రేంజ్ నెక్స్ట్ లెవెల్ కి వెళ్లింది. తమిళనాడులో కూడా సంయుక్తకు భారీ ఫాలోయింగ్ ఉంది. తాజాగా ఒక ఇంటర్వ్యూలో ఆమె మాట్లాడుతూ... ధనుష్ సరసన 'సార్' (తమిళంలో వాతి) చిత్రంలో నటించిన అనుభవాన్ని ఆమె పంచుకుంది. "ధనుష్ తో పనిచేయడం నాకు ఒక గొప్ప పాఠం లాంటిది. ఆయన సెట్‌లో చాలా నిశ్శబ్దంగా ఉంటారు. కానీ కెమెరా ముందుకు రాగానే అద్భుతమైన శక్తిని ప్రదర్శిస్తారు. ఆయన కథను ఎంచుకున్నారంటే అందులో కచ్చితంగా ఏదో ఒక ప్రత్యేకత ఉంటుంది" అని సంయుక్త ప్రశంసించింది. భవిష్యత్తులో మళ్ళీ ఆయనతో కలిసి నటించాలనే కోరికను ఆమె వ్యక్తం చేసింది. వెంకీ అట్లూరి దర్శకత్వంలో వచ్చిన 'సార్' చిత్రం విద్యా వ్యవస్థలోని లోపాలను ఎత్తిచూపుతూ రూ. 100 కోట్లకు పైగా వసూళ్లను సాధించింది. ఇందులో మీనాక్షి అనే బోటనీ లెక్చరర్ పాత్రలో సంయుక్త ఒదిగిపోయింది. కేవలం గ్లామర్ పాత్రలకే పరిమితం కాకుండా, కథాబలమున్న సినిమాలను ఎంచుకోవడమే తన విజయ రహస్యమని ఆమె స్పష్టం చేసింది.



దక్షిణాదిన అగ్రస్థానంలో ఉన్న కథానాయిక ఎవరంటే.. 'నయనతార' అని టక్కున చెప్పేస్తారు. పారితోషికం పరంగా కూడా నయనే నంబర్ వన్. ప్రస్తుతం ఆ భాష, ఈ భాష అని లేకుండా, అన్ని భాషల్లోనూ సినిమాలు చేస్తూ సత్తా చాటుతున్నది నయనతార. మెగాస్టార్‌తో ఆమె రీసెంట్ హిట్ 'మన శంకర వరప్రసాద్‌గారు' టాలీవుడ్ రీజనల్ సినిమాల్లో నంబర్‌వన్ హిట్‌గా నిలిచింది. ప్రస్తుతం బాలకృష్ణ 'చీదీఖ 111'లో కథానాయికగా నటిస్తున్నది నయనతార. ఇక తమిళంలో అయితే.. ఆమె చేతిలో చాలా సినిమాలున్నాయి. ఇదిలావుంటే.. రీసెంట్‌గా ఓ బాలీవుడ్ సినిమాకు నయన్ సైన్ చేసినట్టు విశ్వసనీయంగా తెలిసింది. బాలీవుడ్ సూపర్‌స్టార్ సల్మాన్‌ఖాన్ హీరోగా రూపొందనున్న ఈ ప్రతిష్టాత్మక చిత్రానికి టాలీవుడ్ డైరెక్టర్ పైడిపల్లి వంశీ దర్శకుడు. దిల్‌రాజు నిర్మిస్తారట. దీనికి సంబంధించిన అధికారిక ప్రకటన త్వరలోనే రానున్నది. ఇక నయన్ నటించిన తమిళ చిత్రం 'ముక్తీ అమ్మన్' సమ్మర్‌లో విడుదల కానుంది.

# సల్మాన్‌ఖాన్‌కి జోడీగా ?



# మ్యాడ్ దర్శకునితో తెలుగు సినిమా?

తెలుగువారికి బాగా చేరువైన హీరో కార్తీ. అందుకే తెలుగు రాష్ట్రాల్లో ఆయన సినిమా అంటే మంచి గిరాకి. ఇప్పటికే 'ఊపిరి'తో నేరుగా తెలుగులో ఓ సారి నటించారు కార్తి. ఇప్పుడు రెండోసారి నటించేందుకు సిద్ధమవుతున్నారు. 'మ్యాడ్' ఫ్రాంచైజీ దర్శకుడు కల్యాణ్‌శంకర్ ఈ చిత్రానికి దర్శకత్వం వహిస్తారని తెలుస్తున్నది. ఇటీవలే కార్తీకి కల్యాణ్‌శంకర్ కథ వినిపించారట. కార్తీకి కూడా కథ బాగా నచ్చిందట. సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ పతాకంపై సూర్యదేవర నాగవంశీ ఈ సినిమాను నిర్మిస్తారని వినికిడి. ఇదిలావుంటే.. గతంలో హీరో రవితేజకు కల్యాణ్‌శంకర్ ఓ కథ వినిపించారు. కానీ కొన్ని కారణాల వల్ల ఆ ప్రాజెక్ట్ పట్టాలెక్కలేదు. ఇప్పుడు కార్తీకి వినిపించింది కూడా అదే కథ అని ఇన్‌సైడ్ టాక్. వందకోట్ల బడ్జెట్‌తో ఈ సినిమా నిర్మిస్తారట.

Printed, Published, Edited & Owned by **PAMMI YEDUKONDALU**, Published From Door No. 2-2-14, 13th Ward, Komaravaram Road, TANUKU -534 211 West Godavari Dt., A.P.,
Printed at **SRI SATYA OFFSET PRINTERS**, Venkatrama Theater Street, **TADEPALLIGUDEM** - 534 102, West Godavari Dt., A.P. Editor : **PAMMI YEDUKONDALU**